/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
మంగళవారం
01-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 207
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, మంగళవారం, తిథి : పౌర్ణమి ఉ.03.52 వరకు, నక్షత్రం: ఉత్తరాషాఢ, సా :04.03 వరకు, వర్జ్యం: సా.07.32-08.56 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.32-09.23 వరకు, రాహుకాలం: సా.03.34-05.10 వరకు



## ఎవరెవరికి సీట్లివ్వాలి..?

### బీజేపీ అంతర్మథనం..

**న్యూఢిల్లీ, జూలై 31 :** సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండటంతో అధికార బీజేపీ వడివడిగా అడుగులు వేస్తోంది. సీట్ల కేటాయింపు కోసం అంతర్మథనం మొదలు పెట్టింది. ఎవరెవరికి సీట్లు కేటాయించాలన్న దానిపై మల్లగుల్లాలు ..మిగతా 2లో



## చెలరేగిన హింస

రాళ్లు రువ్వి..
కార్లకు నిప్పుపెట్టి..!

హర్యానాలోని నుహ్‌లో
హింసాకాండ.. 2

144 సెక్షన్ అమలు,
ఇంటర్నెట్ బంద్

ఈ సంఘటన దురదృష్టకరం

రాష్ట్రంలో శాంతిభద్రతలు
కాపాడాలని ప్రజలందరికీ విజ్ఞప్తి

దోషులను ఎట్టిపరిస్థితుల్లోనూ
వదిలిపెట్టం

సీఎం మనోహర్ లాల్ వెల్లడి

జగనన్న శాశ్వత

# భూ హక్కు రక్ష

## పథకం విశిష్టమైనది



## స్వయం ఉపాధిలో మహిళలకు చేయూత : సీఎం

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై సీఎం జగన్ సమీక్ష

గ్రామాల్లో సమగ్ర సర్వేపై దృష్టి పెట్టాలి

డిజిటల్ లైబ్రరీల నిర్మాణంపై దృష్టి పెట్టాలి

అర్బన్ ప్రాంతాల్లోనూ డిజిటల్ లైబ్రరీలు తీసుకురావాలి

చేయూత కింద స్వయం ఉపాధిని ప్రోత్సహించాలి

గ్రామీణ అభివృద్ధి శాఖ చేపట్టే ఉపాధి
కార్యక్రమాలపై నిరంతరం సమీక్షించాలి

అపరిశుభ్రతకు ఈ కాలనీలను నిలయంగా మారకూడదు

నివేదికల ఆధారంగా యూనిట్లు విజయవంతంగా నడపాలి

ఆగస్టు 10న మహిళలకు సున్నా వడ్డీ కార్యక్రమం నిర్వహించాలి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

**అమరావతి, జూలై 31 (మనం న్యూస్):**

రాష్ట్రంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై క్యాంపు కార్యాలయంలో సీఎం వైయస్. జగన్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఇందులో గ్రామాల్లో సమగ్ర భూసర్వేపై దృష్టిపెట్టాలని సీఎం జగన్ ఆదేశాలు ఇచ్చారు. డిజిటల్ లైబ్రరీల నిర్మాణంపైనా దృష్టి పెట్టాలని, అర్బన్ ప్రాంతాల్లో కూడా డిజిటల్ లైబ్రరీలను తీసుకురావాలని సూచించారు. చేయూత కింద స్వయం ఉపాధి పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని అధికారుల్ని ఆదేశించారు. లబ్ధిదారులు తొలివిడత డబ్బు అందుకున్నప్పుడే స్వయం ఉపాధి కార్యక్రమానికి అనుసంధానం చేస్తే ఆ మహిళకు పూర్తిస్థాయిలో మేలు జరుగుతుందని సీఎం తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ కింద చేపట్టే ఉపాధి కార్యక్రమాలపై నిరంతరం సమీక్ష చేయాలని, ఆ కార్యక్రమాల పనితీరుపై మదింపు చేసేందుకు శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకోవాలని సీఎం జగన్ అధికారుల్ని ఆదేశించారు. నివేదికల ఆధారంగా ఆ యూనిట్లు విజయవంతంగా నడిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. స్వయం ఉపాధి కార్యక్రమాల్లో మహిళలకు చేయూతనిచ్చి నడిపిపించడం అన్నది చాలా కీలకమన్నారు. ఆగస్టు 10న మహిళలకు సున్నావడ్డీ కార్యక్రమం నిధులు విడుదల చేస్తామన్నారు. జగనన్న శాశ్వత ..మిగతా 2లో

**నేడు విశాఖలో సీఎం జగన్ పర్యటన..** 2





## మణిపూర్ ఘటన అసాధారణం

మణిపూర్ పోలీసుల
నిర్లక్ష్యంపై సుప్రీం ఆగ్రహం

24గంటల్లో
సమాధానం ఇవ్వండి!

కేంద్రానికి సుప్రీం కోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ, జూలై 31 :** మణిపుర్‌లో జాతుల మధ్య చోటుచేసుకుంటున్న ఘర్షణల్లో మహిళలపై జరుగుతోన్న హింస, దారుణ ఘటనలు 'అసాధారణ పరిణామం'గా భారత సర్వోన్నత న్యాయస్థానం అభివర్ణించింది. ఈ తరహా కేసులు విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ జరుగుతున్నాయని.. వాటిపై విచారణ జరపాలని ఓ న్యాయవాది చేసిన అభ్యర్థనను తోసిపుచ్చింది. మణిపుర్‌తో పాటు పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, ఛత్తీస్గఢ్, కేరళలోనూ మహిళలపై హింస జరుగుతోందని.. దీన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని న్యాయవాది బాన్సురీ స్వరాజ్ చేసిన విజ్ఞప్తిపై సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. 'భారత బిడ్డలను రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మణిపుర్‌లో మహిళలపై జరిగిన (మే 4న) దారుణ ఘటన వెలుగులోకి వచ్చిన తర్వాత.. ఆ తరహా ఘటనలు పశ్చిమ బెంగాల్, ఛత్తీస్ఘఢ్‌లోనూ ..మిగతా 2లో



## అల్పపీడనంగా బలపడింది

బంగాళాఖాతంలో
తీవ్ర అల్పపీడనం.. 2

వాయుగుండంగా
మారే ఛాన్స్..

ఇదే జరిగితే మళ్లీ భారీ వర్షాలు

# బదిలీలను వారి ఒప్పందలతో చేయాలి

రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ ప్రతిపాదనపై చర్చ..

ఉద్యోగ సంఘాల కీలక భేటీ

సిక్స్ పాయింట్ ఫార్ములాతో రాష్ట్రపతి ఉత్తర్వుల
మేరకు జోనల్ వ్యవస్థ ద్వారా నియామకాలు



**అమరావతి, జూలై 31 (మనం న్యూస్):** రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ ప్రతిపాదనపై ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది.. రాష్ట్ర సర్వీసెస్ శాఖ కార్యదర్శి పి.భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ప్రభుత్వ సలహాదారు చంద్రశేఖర్ రెడ్డి, ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.వెంకట్రామిరెడ్డి, ఇతర నేతలు.. సీఎం దగ్గర సమీక్షలో ఉన్నందున సమావేశానికి సీఎస్ జవహర్ రెడ్డి హాజరుకాలేకపోయారు.. ఇక, సమావేశ అనంతరం మీడియాతో మాట్లాడిన ఉద్యోగ సంఘాల నేతలు.. చర్చల సారాశాన్ని వివరించారు. ప్రభుత్వ ..మిగతా 2లో

# తిరుమల శ్రీవారికి జంట బ్రహ్మోత్సవాలు

అంగరంగ వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

18న ధ్వజారోహణం..

వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు..

భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు

టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి



తిరుమల దేవదేవుని సన్నిధిలో సృష్టికర్త బ్రహ్మ స్వయంగా వేంకటాద్రికి విచ్చేసి అఖిలాండ నాయకునికి నిర్వహించే ఉత్సవాలను బ్రహ్మోత్సవాలు అంటారు. ప్రతి మూడు సంవత్సరాలకు అధికమాసం రావడంతో ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ప్రతి ఏడాది నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలను సాలకట్ల బ్రహ్మోత్సవాలు అని పిలుస్తారు. వివరాలు.. 5లో



## మళ్లీ కుదిపేసిన మణిపూర్

పార్లమెంట్‌లో కొనసాగిన
వాయిదాల పర్వం

పార్లమెంట్ వాయిదాల పర్వం

విపక్షాల నిరసనల మధ్య
రాజ్యసభ వాయిదా 2

రాజ్యసభలో రూల్ 267తో
రాజ్యసభలో విపక్షం పట్టు

# వేడెక్కిన రాజకీయం

పెద్దాపురంలో టీడీపీ-వైసీపీ సవాళ్ల పర్వం..

లైడిటెక్టివ్ పరీక్షకు సిద్ధమన్న దవులూరి



2



## విపక్షాలది అసత్య ప్రచారమే

ఏపీ అప్పులపై మరోసారి కేంద్రం క్లారిటీ..

ఏపీ అప్పులు ఎఫ్ఆర్బీఎంకు
లోబడే ఉందని స్పష్టం

కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్

వివరాలు.. 2లో

పోలవరం ప్రాజెక్ట్‌లో తాగునీటి విభాగం

# ఖర్చునూ భరిస్తాం



ఆర్థిక మంత్రిత్వ శాఖ వ్యయ విభాగం ఆమోదం

విశాఖలో 234 కోట్లతో అమృత్ మిషన్ ప్రాజెక్టులు

రాజ్యసభలో వైయస్ఆర్ సీపీ ఎంపీ విజయసాయి రెడ్డి
ప్రశ్నకు కేంద్రమంత్రి జవాబు 2

**మంచిమాట**

కొత్త మిత్రులు పుస్తకాలైతే,
పాత మిత్రులు అక్షరాల
వంటివారు.
కొత్త స్నేహితులు రాగానే
పాత వారిని మర్చిపోవద్దు
ఎందుకంటే ఎన్ని పుస్తకాలు
చదవాలన్నా, కావలసింది
అక్షరాలే కాబట్టి.

**శుభోదయం**

## మణిపూర్ ఘటన 'అసాధారణం'

చోటుచేసుకున్నాయి. హవ్డాలో పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థిగా ఉన్న ఓ మహిళను వివస్త్రను చేసిన వీడియో, మరో అభ్యర్థిని అలాగే వేధించినప్పటికీ ఎటువంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు' అని న్యాయవాది స్వరాజ్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సుప్రీం ధర్మాసనం.. 'మహిళలపై నేరాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయి. ఇది మన సమాజంలో జరుగుతోన్న వాస్తవం. ప్రస్తుతం మణిపుర్‌లో ఊహించని స్థాయిలో జరుగుతోన్న దారుణాల అంశంపైనే విచారణ జరుపుతున్నాం. 'రక్షిస్తే.. దేశంలో ఉన్న మొత్తం ఆడపిల్లలందరినీ రక్షించండి. లేదా, ఎవ్వర్నీ రక్షించకండి.. అని చెబుతున్నారా..? ఇతర రాష్ట్రాల్లో మహిళలపై జరుగుతోన్న హింసతో దీన్ని పోల్చి చూడలేం. మీ వాదనలపై తర్వాత విచారణ చేపడతాం. ఒకవేళ మణిపుర్ ఏదైనా సలహా ఇవ్వాలనుకుంటే ఇవ్వండి' అని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. మణిపుర్‌లో చోటుచేసుకున్న హింసకు సంబంధించి కేసుల వివరాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఎవరెవరిపై ఎన్ని కేసులు నమోదయ్యాయి..? జీరో ఎఫ్ఐఆర్లు ఎన్ని..? ఇతర పోలీస్ స్టేషన్లకు ట్రాన్స్ఫర్ చేసిన కేసులెన్ని..? ఇప్పటివరకు ఎంతమందిని అరెస్టు చేశారు..? నిందితులకు అందించిన న్యాయ సహాయ పరిస్థితి ఏంటి..? సెక్షన్ 164 కింద ఎంతమంది బాధితుల స్టేట్మెంట్లను రికార్డు చేశారు..? అని ఆరు ప్రశ్నలను సంధించిన సుప్రీం ధర్మాసనం.. వీటికి 24గంటల్లోగా సమాధానాలు చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

## చెలరేగిన హింస

చండీఘర్, జూలై 31 : హర్యానాలోని నుహ్‌లో సోమవారం మధ్యాహ్నం 1 గంటలకు విశ్వహిందూ పరిషత్ కాషాయ యాత్ర చేపట్టింది. ఈ యాత్రలో కాల్పులు, రాళ్ల దాడి జరిగింది. దీంతో జిల్లా వ్యాప్తంగా ఉద్రిక్తత నెలకొంది. మధ్యాహ్నం ప్రారంభమైన దహనకాండ ఇప్పటికీ ఆగడం లేదు. రోడ్డుపై కాలిపోతున్న వాహనాలు, పొగలు ఇంకా దర్శనమిస్తున్నాయి. ఈ ఘటనలో ఇద్దరు హోంగార్డులు మరణించగా, మరో ఇద్దరు పోలీసు అధికారులకు తీవ్రంగా గాయాలయ్యాయి. మరోవైపు శాంతించాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేశారు. అంతేకాకుండా ఎటువంటి పుకార్లు రాకుండా ఇంటర్నెట్ సేవలను తాత్కాలికంగా నిలిపివేశారు. అయితే నుహ్‌లో మొదలైన హింస ప్రభావం ఇప్పుడు రాష్ట్రం మొత్తం కనిపిస్తోంది. సోహ్నా బైపాస్లో రాళ్లు రువ్వినట్లు వార్తలు వినిపిస్తుండ గా, మరోవైపు బహదూర్గర్లో బజరంగ్ దళ్ కార్యకర్తలు అడ్డుకున్నారు. శోభా యాత్రలో ఘర్షణ జరిగినప్పుడు మేవాత్లో హింస, దహనం, విధ్వంసం, రాళ్లదాడి, నినాదాలు మరియు కోలాహలం మొదలయ్యాయి. ఫిరోజ్‌పూర్ జిర్కా నుండి సిగర్ చేరుకోవాల్సిన యాత్రను.. నుహ్లోని నాళేశ్వర్ శివాలయం నుండి హిందూ సంస్థలు చేపట్టాయి. యాత్రలో పాల్గొనేందుకు హర్యానాతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు ఇక్కడికి చేరుకున్నారు. గత 3 సంవత్సరాలుగా ఈ యాత్రను మేవాత్ జిల్లాలో నిర్వహిస్తున్నారు. అయితే ఈ సమయంలో అనుకోకుండా ఓ గొడవ ప్రారంభం కావడంతో.. ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. దీంతో గొడవ పెద్దది కావడంతో.. అక్కడ ఉన్న పలు వాహనాలను తగలబెట్టారు. మరోవైపు నుహ్లో చెలరేగిన హింసాకాండ.. గురుగ్రామ్‌లోని సోహ్నాకు చేరాయి. సోహ్నాలోని అంబేద్కర్ చౌక్‌పై దుండగులు రాళ్లు రువ్వారు. పలు పోలీసు వాహనాలను ధ్వంసం చేశారు. ముందుజాగ్రత్తగా ఢిల్లీ-జైపూర్ హైవేపై రాజీవ్ చౌక్ వద్ద బలగాలను మోహరించారు. దాదాపు 1,000 మంది పోలీసులను గురుగ్రామ్ నుండి నుహ్కు పంపారు. గురుగ్రామ్‌కు చెందిన ఒక హోంగార్డు నోహ్ హింసలో వీరమరణం పొందగా, ఇద్దరు అధికారులు గాయపడ్డారు. నుహల్‌లో కొనసాగుతున్న హింసపై ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. నేటి సంఘటన దురదృష్టకరమని, రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. దోషులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎవరెవరికి సీట్లివ్వాలి..?

(మొదటిపేజీ తరువాయి)

పడుతోంది. ఈ మేరకు పార్టీ విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీలో సోమవారం సమావేశమైన పలువురు కీలక నేతలు సిట్టింగ్ ఎంపీల పని తీరును సమీక్షించినట్లు సమాచారం. ఈమేరకు వివిధ ఏజెన్సీల నుంచి క్షేత్రస్థాయి సమాచారాన్ని తెప్పించుకొని, అంతర్గత సర్వే వివరాలతో సరిపోల్చుతున్నట్లు తెలుస్తోంది. రానున్న ఎన్నికల్లో సీట్లు కేటాయించేందుకు వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కేవలం వారి పనితీరునే కాకుండా.. నేతల వ్యక్తిత్వం, సామాజిక మాధ్యమాల్లో వారి ఫాలోయింగ్ను పరిశీలిస్తున్నట్లు కొందరు నేతలు తెలిపారు. ఆయా నియోజవర్గాల్లో ప్రభావం చూపలేని నాయకులకు టికెట్ నిరాకరించి వారి స్థానంలో రాజ్యసభ నుంచి కేంద్ర మంత్రులుగా ఎంపికైన వారికి, ఆయా రాష్ట్రాల అసెంబ్లీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారికి అవకాశం కల్పించాలని భావిస్తున్నట్లు సమాచారం. మరోవైపు గత సార్వత్రిక ఎన్నికల్లో పరాజయం పాలైన 166 స్థానాల్లో పార్టీని బలోపేతం చేసేందుకు ఇప్పటికే అధిష్ఠానం చర్యలు చేపట్టింది. ఆ లోక్‌సభ నియోజకవర్గాలన్నింటినీ 40 క్లస్టర్లుగా విభజించి, వాటి బాధ్యతలను కొందరు కేంద్ర మంత్రులకు, సీనియర్ నాయకులకు అప్పగించింది. సీట్ల కేటాయింపు విషయంలో బీజేపీ ఆచితూచి వ్యవహరిస్తుంది. అంతర్గత సమీక్షలతోపాటు ఏజెన్సీల నుంచి వచ్చిన కచ్చితమైన సమాచారంతోనే సీట్లను కేటాయిస్తుంది. ఈక్రమంలోనే 2014 ఎన్నికల్లో తొలిసారి విజయం సాధించిన 158 మంది ఎంపీల్లో 55 మందికి 2019 ఎన్నికల్లో టికెట్ ఇవ్వలేదు. వీళ్లంతా మోదీ చరిష్మాతోనే తొలి ఎన్నికల్లో విజయం సాధించారని, ఎంపీగా గెలిచిన తర్వాత ఆయా నియోజకవర్గాల్లో ఎలాంటి ప్రభావం చూపలేకపోయాని భావించి బీజేపీ అధిష్ఠానం టికెట్ నిరాకరించింది.

## వేడెక్కిన రాజకీయం..

కాకినాడ, జూలై 31 (మనం న్యూస్): పెద్దాపురం నియోజకవర్గంలో రాజకీయం వేడెక్కింది. వైఎస్సార్సీపీ, టీడీపీ నేతల సవాళ్లతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సోమవారం ఉదయం పెద్దాపురం మున్సిపల్ సెంటర్కు రావాలని చినరాజప్పకు సవాల్ విసిరారు. రామేశ్వరం మెట్ట, ఆనూరుమెట్ట మట్టి తవ్వకాలపై వైఎస్సార్సీపీ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబుపై మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఆరోపణలు చేశారు. దీనిపై స్పందించిన దొరబాబు.. గ్రావెల్ తరలింపు వ్యవహారంలో నిజాయితీని నిరూపించుకునేందుకు లైడిటెక్టర్ పరీక్షకు సిద్ధమయ్యారు. ఢిల్లీలో ట్రూత్ ల్యాబ్ అనుమతి తీసుకొని.. సంతకం చేసిన బాండ్ పేపర్లతో లైడిటెక్టర్ పరీక్షల కోసం మున్సిపల్ సెంటర్కు బయలు దేరారు. లైడిటెక్టర్ పరీక్షలకు సిద్ధం కావాలని చినరాజప్పకూ దవలూరి సవాల్ విసిరారు. దీంతో ఎలాంటి గొడవలు జరగకుండా పిఠాపురంలోని వైఎస్సార్సీపీ, టీడీపీ కార్యాలయాల వద్ద భారీగా పోలీసుల మోహరించారు. దవులూరిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పెద్దపురం వైఎస్సార్సీపీ కార్యాలయం వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది.

# బదిలీలను వారి ఒప్పుదలతో చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యోగులు, ఉద్యోగ నియామకానికి సంబంధించి సిక్స్ పాయింట్ ఫార్ములాతో రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు జోనల్ వ్యవస్థ ద్వారా నియామకాలు జరుగుతున్నాయి అని తెలిపారు ఏపీ సెక్రెటరియేట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ వెంకటరామిరెడ్డి.. రాష్ట్రం విడిపోయిన తర్వాత కొత్తగా 26 జిల్లాల ఏర్పాటు జరిగింది. జిల్లాల సంఖ్య పెరగడం వలన జోనల్ వ్యవస్థపై రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ చేయాల్సి ఉందన్న ఆయన.. జోనల్ వ్యవస్థపై ఎలా చేస్తే బాగుంటుందనే దానిపై మా అభిప్రాయం అడిగారు.. ఇప్పుడు ఉన్న నాలుగు జోన్లు కొనసాగించాలా..? లేదా ఆరు జోన్లకు పెంచాలా? అనే దానిపై చర్చ జరిగిందని.. తిరుపతి, అల్లూరి సీతారామరాజు జిల్లాలు ఏ జోన్‌లో కలపాలనేది సమస్యగా ఉందన్నారు. లోకల్ స్టేటస్‌పై గతంలో 10వ తరగతి లోపు 7 సంవత్సరాలు ఎక్కడ చదివితే అక్కడ లోకల్ స్టేటస్ ఉండేది.. దానిని 7వ తరగతి వరకు తగ్గించాలనే దానిపై చర్చ జరిగిందని వెల్లడించారు. ఇక, లోకల్ క్యాడర్లో ఏ పోస్టు ఉండాలి.. జోనల్ స్థాయిలో ఏ పోస్టు ఉండాలి అనే దానిపై మా అభిప్రాయం అడిగారు.. రాష్ట్రంలోని ఉద్యోగులు, నిరుద్యోగులకు సంబంధించిన సమస్య కాబట్టి సిఇ మెంబెర్స్‌తో అభిప్రాయాలు కూడా తీసుకొని లిఖిత పూర్వకంగా మా అభిప్రాయం చెబుతాం అని చెప్పినట్టు తెలిపారు వెంకటరామిరెడ్డి. రాష్ట్రపతి ఉత్తర్వుల వలన మా సచివాలయం ఉద్యోగులకు మేజర్ ఉన్న సమస్య 12 1/2 శాతం కోటాలో బయట వాళ్ళు ఏఎస్ఓ, ఎస్ఓలుగా సచివాలయంలోకి రావడం జరుగుతుంది.. అదేవిధంగా సచివాలయంలో పనిచేసే ఏఎస్ఓ, ఎస్ఓలు కూడా సిటిఓ, ఏసిటీఓగా వెళ్లే వాళ్లకు ఇబ్బంది ఉందన్నారు. రాష్ట్రపతి ఉత్తర్వుల వలన లోకల్ క్యాడర్‌కి వెళ్ళే సచివాలయ ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరాం.. ప్రభుత్వ అందుకు సానుకూలంగా స్పందించిందని వెల్లడించారు ఏపీ సెక్రెటరియేట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ వెంకటరామిరెడ్డి.

ఇక, 1974లో ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్రపతి ఉత్తర్వులు ప్రవేశపెట్టారు.. అప్పటి నుండి నాలుగు జోన్లుగా కొనసాగుతున్నాయి. ఈ నాలుగు జోన్లను ఆరు చేయాలా? ఏడు చేయాలా? అనే దానిపై చర్చ జరిగిందని తెలిపారు ఏపీఎన్జీవో అధ్యక్షుడు బండి శ్రీనివాస్. మొత్తాన్ని రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా చేయాలని కోరామని.. ఏకాభిప్రాయానికి వచ్చాక కేంద్రానికి పంపిస్తారు. జిల్లా, జోనల్, మల్టీ జోనల్ వ్యవస్థ వుంది. జూనియర్ అసిస్టెంట్ స్థాయి జిల్లా క్యాడర్ గానూ, సుపరిండెంట్ లోపు ఉన్న క్యాడర్ ను జోనల్ క్యాడర్ గానూ, ఫస్ట్ గెజిటెడ్ స్థాయిని మల్టీ జోనల్ క్యాడర్ గానూ గతంలో ఇచ్చిన రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుకూలంగా ఉంచాలి. జిల్లా స్థాయి బదిలీలను వారి ఒప్పుదలతో చేయాలని కోరామని తెలిపారు. గోదావరి, వంశధార, హంద్రీనీవా, వెలిగొండ, శ్రీశైలం, పోలవరం వంటి ప్రాజెక్టుల్లో పని చేస్తున్న వారికి రాష్ట్రపతి ఉత్తర్వులు గతంలో పని చేయవు.. రూ.500 కోట్లు దాటిన ప్రతీ ప్రాజెక్టుకు రాష్ట్రపతి ఉత్తర్వులు, జోనల్ సిస్టంను అమలు చేయాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్టుల అభివృద్ధి జరగలేదు. ఇప్పుడు కాంట్రాక్టర్ లే మొత్తం ప్రాజెక్ట్‌ల పనులు చేస్తున్నారు.. ప్రభుత్వ పర్యవేక్షణ మాత్రమే వుంది. ప్రాజెక్టుల వద్ద సిబ్బంది తక్కువగా, పని ఎక్కువగా ఉంది. జూనియర్, సీనియర్ అసిస్టెంట్లను దూర ప్రాతానికి బదిలీ చేస్తే వారు ఇబ్బందులు పడతారు. అందుకే ఆ నిబంధన సవరించమని కోరామన్నారు బండి శ్రీనివాస్. మరోవైపు.. రాష్ట్ర ప్రభుత్వం 1975లో తెచ్చిన జోనల్ వ్యవస్థలో మార్పులపై అభిప్రాయాలు అడిగారు.. 6 పాయింట్ ఫార్ములాకు అనుబంధంగా గతంలో ప్రెసిడెన్సీఎల్ ఆర్డర్‌ను ఇచ్చారు. తెలంగాణ తరహాలో కొత్త జిల్లాలు ఏపీలో ఏర్పడ్డాక మార్పులు, చేర్పులపై చర్చించామని.. కొత్తజిల్లాలకు కేటాయించేటప్పుడు ఉద్యోగులకు ముందుగా ఆప్షన్ ఇవ్వమన్నాం.. ఉద్యోగులు వెళ్లేటప్పుడు సీనియారిటి పరిగణలోకి తీసుకోవాలని కోరామని తెలిపారు ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరజు వెంకటేశ్వర్లు. తెలంగాణలో 95 శాతం లోకల్‌కి అవకాశం ఇస్తున్నారు. జోనల్ స్థాయిలో నియామకాలు జరిగినవి జిల్లా స్థాయిలో వుంటాయి.. ప్రస్తుతం వున్న 4 జోన్లను 6 జోన్ లుగా చేస్తే ఎలా వుంటుంది అని అడిగారని.. దీని పై ఆగష్టు 3వ తేదీ నాటికి లిఖితపూర్వకంగా మా అభిప్రాయం చెబుతాం అని చెప్పినట్టు బొప్పరజు వెంకటేశ్వర్లు వెల్లడించారు.

## భూ హక్కు, భూ రక్ష పథకం విశిష్టమైనది

(మొదటిపేజీ తరువాయి)



భూహక్కు, భూ రక్ష పథకం కింద గ్రామాల్లో సర్వేపైనా సీఎం సమీక్ష చేశారు. 10,943 గ్రామాల్లో ఇప్పటికే డ్రోన్స్ సర్వే పూర్తి అయిందని అధికారులు తెలిపారు. సర్వే పూ ర్తయిన తర్వాత ఆయా గ్రామాల్లో భూ హక్కుప త్రాలు ఇస్తున్నామన్నారు. జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం విశిష్టమైనదన్న సీఎం... ప్రతి గ్రామ సచివాలయంలో సర్వేయర్‌ను నియమించడంవల్ల ఈ ప్రాజెక్టు సజావుగా ముందుకు సాగుతోందన్నారు. అలాగే గ్రామ సచివాలయాల్లో కూడా రిజిస్ట్రేషన్ సేవలు కూడా ప్రారంభించిన ఘనత మన రాష్ట్రానికే దక్కుతుందన్నారు. అలాగే జగనన్న కాలనీలపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని సీఎం ఆదేశించారు. మౌలిక సదుపాయాలు దగ్గరనుంచి ప్రతి అంశంలోనూ ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. జగనన్న కాలనీలను ఆహ్లాదంగా, పరిశుభ్రంగా ఉంచేందుకు అన్ని చర్యలూ తీసుకోవాలన్నారు. లక్షల సంఖ్యలో ఇళ్లు కడుతున్నందున మౌలిక సదుపాయాలు విషయంలో రాజీ పడొద్దన్నారు. అపరిశుభ్రతకు ఈ కాలనీలను నిలయంగా మారకూడదని, అందుకనే కాలనీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టంచేశారు. ఈ పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి (పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ) బూడి ముత్యాలనాయుడు, సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్, ఆర్థికశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ ఏ సూర్యకుమారి, సర్వే ఆఫ్ విలేజెస్ ఆబాదీ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూవైజ్డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియా(స్వామిత్వ) స్పెషల్ కమిషనర్ డాక్టర్ ఏ.సిరి, సెర్ఫ్ సీఈఓ ఏఎండి ఇంతియాజ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ జె.వెంకట మురళీ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### నేడు సీఎం జగన్ విశాఖలో పర్యటన

ఇదిలా ఉంటే.. నేడు సీఎం జగన్ విశాఖలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్.. నగరంలోని వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. కైలాసపురం పోర్టు ఆసుపత్రి సమీపంలో ఇనార్బిట్ మాల్ నిర్మాణానికి సీఎం భూమి పూజ చేయనున్నారు. జీవీఎంసీకి చెందిన 50 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం.. అనంతరం సిరిపురంలోని ఏయూ క్యాంపస్‌కు చేరుకోనున్నారు. ఎలిమెంట్ ఫార్మా ఇంక్యుబేషన్ సెంటర్, బయో మానిటరింగ్ హబ్తో సహా ఐదు ప్రాజెక్టులకు సంబంధించిన భవనాలను సీఎం ప్రారంభించనున్నారు.

## మళ్లీ కుదిపేసిన మణిపూర్

న్యూఢిల్లీ, జూలై 31 : మణిపూర్ అంశం తిరిగి పార్లమెంట్ వాయిదాకు దారితీసింది. సోమవారం కూడా లోక్‌సభ, రాజ్యసభలలో విపక్షాలు మణిపూర్‌పై చర్చకు, స్వయంగా ప్రధాని నుంచి ప్రకటనకు పట్టుపట్టాయి. ఇది గందరగోళానికి దారితీసింది. ఈ క్రమంలో తొలుత ఓసారి ఆ తరువాత మధ్యాహ్నం వాయిదా పడి, మరునటిరోజుకు పార్లమెంట్ వాయిదాల పర్వం తిరిగి కొనసాగింది. అజెండాను పక్కకు పెట్టి మణిపూర్‌పై చర్చించాలని రాజ్యసభలో రూల్ 267తో రాజ్యసభలో విపక్షం పట్టు పట్టింది. ఉదయం తొలుత మణిపూర్ అంశంపై నాలుగుసార్లు సభ వాయిదా పడింది. తరువాత మధ్యాహ్నం 3.30 గంటలకు సభ ప్రారంభం కాగానే ఇదే పరిస్థితి నెలకొంది. సభాకార్యకలాపాల్లోని ఇతర అంశాలను పక్కకు పెట్టి, రూల్ 267 కిందచర్చించాలని వెల్లోకి దూసుకువచ్చి విపక్షాలు డిమాండ్ చేశాయి. చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ముందు విపక్షాలు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాల్సి ఉందని సభాధ్యక్షులు జగదీప్ ధన్కర్ కోరారు. సభ్యులు వెంటనే తమతమ స్థానాలకు వెళ్లాలని సూచించారు. అయినప్పటికీ వారు వినకపోవడంతో వారిపై ధన్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధంగా చేయడం దేశానికి మంచిది కాదని, సముచిత ఉదాహరణ అన్పించుకోదని స్పష్టం చేశారు. ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉందని, ఈ విధంగా సభ్యులు వ్యవహరించడం దురదృష్టకరం అన్నారు. పార్లమెంట్ వర్షాకాల భేటీ ఆరంభం అయిన నాటి నుంచి ఇదే తంతు అయిందని, సభా సమయాన్ని సరిగ్గా వాడుకోడం లేదన్నారు. దీనికి ప్రజలు మూల్యం చెల్లించుకోవల్సి వస్తుందన్నారు. మనను మనం కించపర్చుకుంటున్నామని, దేశానికి ప్రపంచానికి ప్రమాదకరమైన సంకేతాలు పంపిస్తున్నామని అన్నారు, అయితే సభలో రణగొణధ్వనులు సాగడంతో సభాధ్యక్షులు సభను మంగళవారానికి వాయిదావేశారు. ఇక దిగువ సభ లోక్‌సభలో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది. మధ్యాహ్నం రెండుగంటలకు తిరిగి సభ ఆరంభం కాగానే ప్రతిపక్షాలు మణిపూర్ అంశాన్ని ప్రస్తావించాయి. ప్రధాని మోడీ మణిపూర్‌పై ప్రకటన వెలువరించాలని పట్టుపట్టాయి. చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సంబంధిత విషయంపై హోం మంత్రి ఇంతకు ముందే వివరణ ఇచ్చారని కేంద్రం తరపున తెలిపారు. అయితే ప్రధాని నుంచి ప్రకటన అత్యావసరం అని ప్రతిపక్షాలు స్పష్టం చేస్తూ ఉండటంతో సభను స్పీకర్ మరుసటిరోజుకు వాయిదా వేశారు. మధ్యాహ్నం సభలో ప్రతిపక్షాల నినాదాల నడుమనే సమాచార ప్రసార మంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రవేశపెట్టిన సినిమాటోగ్రాఫ్ సవరణ బిల్లు 2023ను సభ ఆమోదించింది. ఇప్పటికే రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందింది.

## గంగవరం పోర్టులోకి చొచ్చుకెళ్లేందుకు ఉక్కు కార్మికుల యత్నం..

విశాఖ, జూలై 31 (మనం న్యూస్): గంగవరం పోర్టు గేట్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు ఒక్కసారిగా గంగవరం పోర్టులోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. బొగ్గు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారంటూ పోర్టు యాజమాన్యంపై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. ఈ క్రమంలోనే గాజువాక బాలచెరువు వైపు ఉన్న స్టీల్ప్లాంట్ గేట్ నుంచి కార్మికులు గంగవరం పోర్టులోకి ప్రవేశించేందుకు యత్నించారు. కార్మికులను అడ్డుకునేందుకు పోలీసులు యత్నించారు. అయినప్పటికీ పోలీసులను తోసుకుంటూ కార్మికులు పోర్టు గేట్ వద్దకు పరుగులు తీశారు. దీంతో పోర్టు గేట్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అప్రమత్తమైన పోలీసులు పోర్టు గేట్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. గేట్ వద్ద ఇనుప కంచెలు ఏర్పాటు చేశారు. పోలీసులతో పాటు గంగవరం పోర్టు ఫైర్, ఇతర రక్షణ సిబ్బంది పెద్ద ఎత్తున మోహరించారు. అయినప్పటికీ వెనక్కి వెళ్లేది లేదంటూ పోర్టు గేటుకు 50 అడుగుల దూరంలో 1500 మంది స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, 1800 మంది కాంట్రాక్టు కార్మికులు బైఠాయించి ఆందోళన చేస్తున్నారు. ఏ క్షణమైనా స్టీల్ ప్లాంట్ కార్మికులు గంగవరం పోర్టులోకి చొచ్చుకెళ్లేందుకు సిద్ధంగా ఉండడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

## పోలవరం ప్రాజెక్ట్‌లో తాగునీటి విభాగం ఖర్చునూ భరిస్తాం

న్యూఢిల్లీ/అమరావతి, జూలై 31 (మనం న్యూస్): పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి శుభవార్త తెలిపింది. ప్రాజెక్ట్‌లో కేవలం సాగు నీటి విభాగం పనులకు మాత్రమే నిధులు ఇస్తామని, తాగు నీటి విభాగం కోసం చేసే ఖర్చును భరించే ప్రసక్తే లేదంటూ ఇన్నాళ్ళు మొండికేసిన కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం పదే పదే చేసిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని తాగునీటి విభాగానికి ప్రతిపాదించిన వ్యయాన్ని కూడా తిరిగి చెల్లించడానికి సుముఖత వ్యక్తం చేసింది. రాజ్యసభలో సోమవారం వైయస్ఆర్ సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి పోలవరం ప్రాజెక్ట్ సవరించిన అంచనా వ్యయంకు సంబంధించిన 55,548 కోట్ల రూపాయల నిధుల గురించి అడిగిన ప్రశ్నకు జలశక్తి మంత్రి బిశ్వేశ్వర్ తుడు జవాబిస్తూ పోలవరం ప్రాజెక్ట్లో ఇరిగేషన్ విభాగానికి సంబంధించి మిగిలిపోయిన పనులు పూర్తి చేయడానికి 10,911.15 కోట్లు, వరదల కారణంగా దెబ్బతిన్న ప్రాజెక్ట్ నిర్మాణంలో మరమ్మతు పనుల నిమిత్తం అదనంగా మరో 2 వేల కోట్ల రూపాయలు విడుదల చేయడానికి ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన వ్యయ విభాగం నిరభ్యంతరం తెలిపిందని పేర్కొన్నారు. అలాగే తాగునీటి విభాగానికి సంబంధించిన ప్రతిపాదిత ఖర్చును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి చెల్లించేందుకు ఆ విభాగం ఎలాంటి అభ్యంతరం లేదని తమకు సమాచారం ఇచ్చిందని మంత్రి చెప్పారు.

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ఇప్పటి వరకు కాంపోనెంట్ వారీగా జరిగిన పనులకు కేంద్రం నిధులు చెల్లిస్తూ వస్తోంది. కాంపోనెంట్ వారీగా నిధుల చెల్లింపు వలన ప్రాజెక్ట్ నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం నెలకొంటోందని రాష్ట్ర ప్రభుత్వం అనేక పర్యాయాలు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించింది. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీ పర్యటనల్లో ఇదే విషయాన్ని పలుమార్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, జల శక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ దృష్టికి తీసుకువచ్చి కాంపోనెంట్ వారీ చెల్లింపులపై సీలింగ్ను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్ట్లో కాంపోనెంట్ వారీ సీలింగ్ను ఎత్తివేస్తున్నట్లుగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయ విభాగం గత జూన్ 5న తమకు రాసిన లేఖలో స్పష్టం చేసినట్లు మంత్రి వెల్లడించారు.

### విశాఖలో 234 కోట్లతో అమృత్ మిషన్ ప్రాజెక్టులు

విశాఖలో కేంద్ర ప్రభుత్వం అమృత్ మిషన్ కింద 234 కోట్లతో మంజూరు చేసిన 8 ప్రాజెక్టల్లో కొన్ని పూర్తికాగా మిగిలిన ప్రాజెక్ట్ పనులు పురోగతిలో ఉన్నాయని పట్టణాభివృద్ధి వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కౌశల్ కిషోర్ పేర్కొన్నారు. రాజ్యసభలో సోమవారం వైయస్సార్సీపీ సభ్యులు విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమృత్ మిషన్ కింద ఎంపిక చేసిన నగరాల్లో విశాఖ పట్నం ఒకటని అన్నారు. అందులో భాగంగా గ్రౌండింగ్ అయిన మొత్తం ప్రాజెక్టులకుగాను రూ.73.31 కోట్లతో చేపట్టిన 4 ప్రాజెక్టులు పూర్తయ్యాయి. మిగిలిన ప్రాజక్టులు నిర్మాణ దశలో ఉన్నట్లు ఆయన తెలిపారు. అలాగే 217 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రారంభించిన మరికొన్ని పనులు భౌతికంగా పూర్తయి నట్లు చెప్పారు. విశాఖ నగరంలో తాగునీటి సరఫరాకు సంబంధించి 70.44 కోట్లతో చేపట్టిన రెండు ప్రాజెక్టులు, 2.87 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన రెండు పార్కుల నిర్మాణం పూర్తయినట్లు మంత్రి తెలిపారు. అమృత్ మిషన్ ప్రాధమికంగా 2015-16 ఆర్థిక సంవత్సరం నుంచి 2019-20 ఆర్థిక సంవత్సరం వరకు 5 ఏళ్ళ కాలవ్యవధితో పూర్తిచేయాలన్న లక్ష్యంతో ప్రణాళికను సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు చేపట్టిన కొన్ని ప్రాజెక్టులు భూ వివాదాలల్లో చిక్కుకున్నాయి. దీనికితోడు ప్రకృతి వైపరీత్యాలు, ఇతర శాఖల నుంచి అనుమతులు పొందడంలో జరిగిన జాప్యం, కోవిడ్ 19 లాక్డౌన్ వంటి పలు కారణాల వలన ప్రాజెక్టుల నిర్మాణం అలస్యమైనట్లు మంత్రి తెలిపారు. 2024 మార్చి నాటికి అమృత్ మిషన్ కింద విశాఖ పట్నంలో చేపట్టిన అన్ని ప్రాజెక్టులు పూర్తవుతాయని భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

# విపక్షాలది అసత్య ప్రచారమే

న్యూఢిల్లీ/అమరావతి, జూలై 31 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అప్పులపై పదే పదే రాద్దాంతం చేస్తున్న విపక్షాలది అసత్య ప్రచారమేనని మరోసారి తేలిపోయింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పులపై కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఏపీలో గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ముగిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చే నాటికి ఉన్న అప్పు.. 2019 మార్చి నాటికి రూ.2,64,451 కోట్లు అని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. అలాగే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అప్పులతో కలిపి ఇప్పుడు ఆ సంఖ్య రూ.4,42,442 కోట్లకు చేరుకున్నట్లు నిర్మల వెల్లడించారు. అంటే వైసీపీ సర్కార్ ఈ నాలుగేళ్లలో చేసిన అప్పు రూ.1,77,991 కోట్లుగా నిర్మల పార్లమెంటు సాక్షిగా మరోసారి స్పష్టం చేశారు. కాగా, ఏపీ ప్రభుత్వం అప్పులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్న విషయం విదితమే.. టీడీపీ, బీజేపీ, జనసేన, వామపక్షాలు.. ఇలా విపక్షాలు మొత్తం వైసీపీ ప్రభుత్వాన్ని ఉతికి ఆరేస్తున్నాయి. అయితే, గతంలో టీడీపీ హయాంలో కంటే తక్కువ అప్పులు చేశామని వైసీపీ చెప్పుకొస్తున్నా.. విమర్శలు మాత్రం తగ్గడం లేదు..

అయితే, ఏపీ అప్పులపై ఏకంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను మరోసారి క్లారిటీ ఇచ్చారు.. వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు ఏపీ ప్రభుత్వం చేస్తున్న అప్పులపై పార్లమెంట్లో ప్రస్తావించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా అప్పులు చేస్తోందని, ఎఫ్ఆర్బీఎం పరిమితిని దాటి మరీ అప్పులు చేస్తోందని ఆరోపించారు. అప్పులకు సంబంధించి అసెంబ్లీకి కూడా వివరాలు ఇవ్వడం లేదని లోక్సభలో కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన ఆయన.. ఏపీ ప్రభుత్వం చేసిన అప్పులకు సమాధానం చెప్పాలని కోరారు అయితే, ఏపీ అప్పులపై ఇప్పటికే ఓ సారి క్లారిటీ ఇచ్చిన నిర్మలా సీతారామన్.. ఇప్పుడు మరోసారి క్లారిటీగా పార్లమెంట్లో వివరించారు.

## బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం..

న్యూఢిల్లీ, జూలై 31 : ఉత్తర ఒడిశా, పశ్చిమబెంగాల్ తీరాలలోని వాయువ్య బంగాళాఖాతంలో ఉన్న అల్పపీడనం సోమవారం ఉదయం తీవ్ర అల్పపీడనంగా బలపడింది. ప్రస్తుతం ఉత్తర బంగాళాఖాతం మధ్యలో కొనసాగుతూ సగటు సముద్రమట్టం నుండి 9.5 కిలోమీటర్ల వరకూ విస్తరించి ఉంది. రాగల 12 గంటల్లో వాయువ్య దిశగా కదులుతూ వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. పశ్చిమ దిశ నుండి తెలంగాణ రాష్ట్రం వైపునకు గాలులు బలంగా వీస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని, కొన్నిచోట్ల మాత్రం భారీగా కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో వాతావరణ శాఖ అధికారులు ఎల్లో అలరట్స్ జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందంటున్నారు. అదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, హనుమకొండ, జనగాం, మెదక్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. మరోవైపు.. హైదరాబాద్ నగరానికి ఎల్లో అలర్ట్ జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌లో తేలికపాటు నుంచి మోస్తారు వర్షం పడే అవకాశం ఉందని చెప్పారు.

## నేటి నుండి 31వ తేదీ వరకు శ్రీవారి పుష్కరిణి మూత

- భక్తులకు షవర్ల ద్వారా పుణ్యస్నానాలు చేసే ఏర్పాటు

తిరుమల, జూలై 31, మనం న్యూస్: తిరుమలలో శ్రీవారి ఆలయం వద్ద గల పుష్కరిణిలో నీటిని పూర్తిగా తొలగించి పైపులైన్ల మరమ్మతులు, సివిల్ పనులు చేపట్టేందుకు గాను ఆగస్టు 1 నుండి 31వ తేదీ వరకు పుష్కరిణిని మూసివేస్తారు. ఈ కారణంగా నెల రోజుల పాటు పుష్కరిణి హారతి ఉండదు. పుష్కరిణి మరమ్మతుల కోసం మొదటి పది రోజుల పాటు నీటిని తొలగిస్తారు. ఆ తరువాత పది రోజులు మరమ్మతులు ఏవైనా ఉంటే పూర్తి చేస్తారు. చివరి పది రోజులు పుష్కరిణిలో నీటిని నింపి పూర్తిగా సిద్ధం చేస్తారు. పుష్కరిణిలోని నీటి పిహెచ్ విలువ 7 ఉండేలా చూస్తారు. టీటీడీ వాటర్ వర్క్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ పనులు చేపడతారు. శ్రీవారి భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు వీలుగా పుష్కరిణి పైభాగంలో టీటీడీ షవర్లు ఏర్పాటు చేసింది. భక్తులు వీటిని వినియోగించుకోవాలని కోరుతోంది.

## మునిసిపాలిటీలో మెప్మా సంస్థ ఆధ్వర్యంలో పట్టణ సమైక్యా ఏర్పాటు



కుప్పం, జూలై 31, మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీలో మెప్మా సంస్థ ఆధ్వర్యంలో పట్టణ మహిళా సమైక్య ను ఏర్పాటు చేయడం జరిగింది కుప్పం మున్సిపాలిటీలోని మొత్తం 1015 మెప్మా గ్రూపులకు గాను 26 సమైక్య ఏర్పాటు చేసుకోవడం జరిగింది. వీటిలో ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు, కోశాధికారి తదితర 7 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుప్పం మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ హాజరయ్యారు, డా. సుధీర్ మాట్లాడుతూ పట్టణ సమైక్య సభ్యులను గ్రూపులను కమిటీలకు ఏర్పాటు చేసి వీరి ఆధ్వర్యంలోనే జగనన్న మహిళా మార్కెట్ ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు. త్వరలోనే జగనన్న మహిళ మార్కెట్ ఏర్పాటుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు 17వ వార్డు కౌన్సిలర్ రంగన్న ,మున్సిపాలిటీ రెండవ వైస్ చైర్మన్ ఆఫీజ్ , మెప్మా సీఈవో జగదీష్ పట్టణ మహిళా సమైక్య అధికారి శ్రీరాములు మెప్మా సిబ్బంది మెప్మా ఆర్పీలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా లక్ష్మీదేవి, రాధ ఇద్దరు ఆర్పి లకు ఆరు నెలలుగా జీతాలు రాకపోవడంతో ఇద్దరికీ చెరో 23వేలు చొప్పున 46 వేలు రూపాయలు ఛైర్మన్ డా.సుధీర్ అందించడం జరిగింది.

## వాల్మీకుల అభివృద్ధి తెలుగుదేశం పార్టీకే సాధ్యం

- మాజీ జడ్పిటిసి బేటప్ప నాయుడు



శాంతిపురం. జూలై 31, మనం న్యూస్ : శాంతిపురం మండలంలో వాల్మీకి సమావేశం జరిగింది మాజీ జడ్పిటిసి బేటప్ప నాయుడు మాట్లాడుతూ వాల్మీకి లు అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీ కే సాధ్యమని అన్నారు వాల్మీకులను ఎస్టీ హోదా కల్పించాలని ప్రభుత్వంను కోరుతూ భవిష్యత్తు కార్యచరణసమావేశం జరిగింది వాల్మీకుల అభివృద్ధిపై అనేదానిపైన చర్చ జరిగింది ఈ కార్యక్రమంలో శాంతీపురం మండల వాల్మీకి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు గా నంజంపేట సూరి గారిని కార్యదర్శిగా నిమ్మనపల్లి రవి కుమార్ గారిని ఎన్నుకోవడం జరిగినది ఈ సమావేశంలో రాష్ట్ర వాల్మీకి సాధికార కమిటీ సింగిరి శ్రీనివాసులు, చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు బెటప్ప నాయుడు, గుడిపల్లి తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బాబు నాయుడు, గోవిందు, రామచంద్ర, ప్రభాకర్, రామకుప్పం వాల్మీకి సంఘం అధ్యక్షులు, నియోజకవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షులు రమణ, మరియు శాంతిపురం వాల్మీకి సోదరులు, యువరాజ్, మునిరాజు,రామూర్తి,బాలకృష్ణ, పవన్, శివ, విజయ్, మంజు, చంద్ర, మహి, గంగాధర్,ఆనంద,బెటప్ప, వాల్మీకి సోదరులు అందరు వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని రైతుకు గాయాలు



మదనపల్లి క్రైమ్, జులై 31, మనం న్యూస్ : ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో రైతు తీవ్రంగా గాయపడి సోమవారం మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో చేరాడు. ఘటనకు సంబంధించి బాధితుని కుటుంబ సభ్యులు, ముదివేడు పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. కురబలకోట మండలం తెట్టు పంచాయితీ దిగువ పాలెంకు చెందిన గోపాల్ నాయుడి కుమారుడు రైతు ఎం.సుధాకర్ నాయుడు(46), సొంత పనిమీద అంగళ్లకు బైకులో వెళ్లాడు. దుకాణంలో ఇంటికి కావాల్సిన సరుకులు కొనుక్కుని తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా మార్గమధ్యంలోని అంగళ్లు బస్టాండు కదిరి రోడ్డులో ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితున్ని 108 సిబ్బంది చికిత్సల నిమిత్తం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఆసుపత్రి అత్యవసర విభాగం వైద్యులు మెరుగైన వైద్యం అందించారు. ఘటనపై ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# తప్పుడు పనులకు పేటెంట్ హక్కు చంద్రబాబుదే...

- దొంగోట్లు, బోగస్ ఓట్ల మీద ఆధారపడి బతికే పార్టీ తెలుగుదేశం పార్టీనే
- ప్రజల మద్దతు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కే ఉంది
- తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి





తిరుపతి, జూలై 31, మనం న్యూస్: తిరుపతి 19వ డివిజన్, ముత్యాల రెడ్డి పల్లిలో సోమవారం ఉదయం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ పర్యటిస్తూ జగనన్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో భూమన కరుణాకర రెడ్డి మాట్లాడారు. వైఎస్సార్ సీపీ దొంగోట్లను చేర్పిస్తోందంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన విమర్శలను భూమన తిప్పికొట్టారు. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావని భూమన కరుణాకర రెడ్డి గుర్తు చేశారు. ప్రజా సాధికార సర్వే పేరిట ప్రజలను అన్ని విధాలా వంచించారని మండిపడ్డారు. బోగస్ సర్వేలతో ప్రజల దగ్గర కీలక సమాచారాన్ని సేకరించారని దుయ్యబట్టారు. తమ పార్టీకి ఎవరు ఓట్లు వేస్తారో, ఎవరు వేయడం లేదో అనే సమాచారాన్ని కూడా ముందస్తుగా సేకరించారని ఆరోపించారు. టీడీపీకి ఓట్లు వేయని వారితో పాటు, తటస్థంగా ఉన్న వారి ఓట్లను కూడా తొలగించేశారని భూమన విమర్శించారు. ఈ అరచకాలతో సంతృప్తి చెందక, అదనంగా దాదాపు 65 లక్షల దొంగ ఓట్లను, బోగస్ ఓట్లను చేర్పించి జగన్ మోహన్ రెడ్డి కి దొరికిపోయాడని అన్నారు. అప్పట్లో చంద్రబాబు దొంగోట్ల నిర్వాకాన్ని గుర్తించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి... నేరుగా కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం తో ఎన్నికల సంఘం స్పందిస్తూ, 40 లక్షల మేరకు దొంగ ఓట్లు, బోగస్ ఓట్లను తొలగించిందని గుర్తు చేశారు. చంద్రబాబు అప్పట్లో చేర్పించిన పాతిక లక్షల దొంగ ఓట్లు, బోగస్ ఓట్లు నేటికీ కొనసాగుతున్నా... జగన్ మోహన్ రెడ్డి ధైర్యంగా ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. సంక్షేమ పథకాల ద్వారా 3.35 లక్షల కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చిన జగనన్నకు కృతజ్ఞతగా ఓట్లు వేయాలన్న తపనతో ప్రజలు ఉన్నారని తెలిపారు. దొంగ ఓట్లు, బోగస్ ఓట్ల మీద ఆధారపడి బతికే పార్టీ చంద్రబాబుది అని భూమన అన్నారు. నయవంచక విద్యల్లో ఆరితేరిన వ్యక్తి చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. జగన్ మోహన్ రెడ్డి మీద దొంగ ఓట్లను చేర్పిస్తున్నారన్న నెపం వేస్తే... అది అద్భుతంగా పేలుతుందని చంద్రబాబు పగటికలలు కంటున్నారని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి మీద దొంగోట్ల నింద వేయాలని ఒక వైపు చంద్రబాబు, మరోవైపు ఆయన్ను సమర్థిస్తున్న దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్, ఇంకో వైపున చంద్రబాబు అనుకూల మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నారని...అయితే ఈ ప్రచారాలను నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరని స్పష్టం చేశారు. దొంగ ఓట్లు చేర్పిం చాల్సిన అవసరం జగన్ మోహన్ రెడ్డికి లేదని భూమన స్పష్టం చేశారు. వాలంటీర్ వ్యవస్థను సర్వనాశనం చేయాలని, సచివాలయ సిబ్బందిని బదనాం చేయాలని చంద్రబాబు నాయుడు కుట్రకు తెగించారని ధ్వజమెత్తారు. తిరుపతిలో 7 వేల దొంగ ఓట్లు, బోగస్ ఓట్లు ఉన్నాయంటూ తెలుగుదేశం పార్టీ నాయకుడు అశోక్ బాబు పచ్చి అబద్దాలతో, తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బతికి ఉన్న వారిని కూడా చనిపోయినట్లు చూపించడం సిగ్గుమాలిన చర్యగా పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీకి చెందిన కార్పొరేటర్ సోదరుడ్ని బతికి ఉన్నా సరే... చనిపోయినట్టు తప్పుడు సమాచారం ఇవ్వడం తెలుగుదేశం పార్టీ దిగజారుడుతనానికి ఓ ఉదాహరణగా పేర్కొన్నారు. దొంగ ఓట్లు చేర్పించడం, బోగస్ పనులు చేయడం, అవినీతికి పాల్పడటం, హింస, వెన్ను పోట్లు, అరాచకం వంటి తప్పుడు పనులకు... బరితెగించే పేటెంట్ హక్కు చంద్రబాబు దేనని భూమన ఎద్దేవా చేశారు. దొంగఓట్లు, బోగస్ ఓట్ల మీద ఆధారపడి బతికే పార్టీ ఒక్క చంద్రబాబుదేనని వ్యంగంగా అన్నారు. జగన్ మోహన్ రెడ్డి నీతి, నిజాయితీతో ధైర్యంగా ప్రజలకు మేలు చేస్తున్నారని అన్నారు. దొంగ ఓట్లు వేస్తామని ఎవరైనా చెప్పినా కూడా ఒప్పుకోనటువంటి మనస్తత్వం ఉన్నవ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని భూమన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ శిరీష, కార్పొరేటర్ ఆరణి సంధ్య పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, గొడుగులు వితరణ







- బీసీ ఎస్ సంస్థ అధినేత బి సి. నాగరాజు

కుప్పం, జూలై 31, మనం న్యూస్: కుప్పం ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ బీసీ నాగరాజు మరియు వైస్ చైర్మన్ సునీల్ రాజ్, సీఈవో సాగర్ రాజ్ చేతుల మీదుగా కుప్పం లయన్స్ క్లబ్, లియో క్లబ్స్ ఆధ్వర్యంలో సోమవారం నాడు కుప్పం పట్టణ మరియు గ్రామాల్లో వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులకు తోపుడుబండ్లు మరియు గొడుగులు వితరణ చేశారు. ఈ సందర్భంగా బీసీఎన్ గ్రూప్స్ అధినేత బిసి నాగ రాజు మాట్లాడుతూ తమ కళాశాలలోని లియో లయన్స్ క్లబ్ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం చిరు వ్యాపారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, అక్కడక్కడ రోడ్డుపై వ్యాపారాలు చేసుకొని చిరు వ్యాపారులను ఈ విధంగా ప్రోత్సహిస్తూ వారికి అండగా ఉండాలని సదుద్దేశంతో ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ సునీల్ రాజ్ ఎంతో గొప్ప మనసుతో ఆలోచించి దాదాపు 70 వేల రూపాయల ఖర్చుతో తోపుడుబండ్లను పేదవారికి అందించడం తమకెంతో గర్వంగా ఉందంటూ ఆయన అన్నారు. తమ కళాశాల విద్యార్థులు ఈ మధ్యకాలంలో ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు పొందిన సేవా సంస్థ అయిన లయన్స్ క్లబ్ లో భాగస్వామ్యం అవడం దాని ద్వారా ఎదుటివారికి సహాయం చేయాలని ఆలోచనలతో ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపడుతూ తమ కళాశాలకు గుర్తింపు తీసుకొస్తున్నారని ఆయన విద్యార్థినీ విద్యార్థులను అదేవిధంగా వారికి సహకరిస్తున్న కళాశాల ఉపాధ్యాయ బృందాన్ని ఆయన కొనియాడారు. అనంతరం ఆయన చేతుల మీదుగా వ్యాపారస్తులకు తోపుడుబండ్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్ పర్సన్ డా.ఎ.మహేష్, కుప్పం లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్, కోశాధికారి పి.జి.సెల్వం, మరి యు క్లబ్ సభ్యులు సోము, సెందిల్ , శివ, లెనిన్, సతీష్, సుబ్రహ్మణ్యం , మని, ప్రకాష్, చరణ్ పలువురు సభ్యులు, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ సుధాకర్ బాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మాధవన్, కళాశాల యాజమాన్యం, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## 30 సంవత్సరాల తరువాత వైభవంగా మొహరం పండుగ



రామచంద్రాపురం, జూలై 31, మనం న్యూస్: రామచంద్రాపురం మండలం నెన్నూరులో పంచాయతీ లో ఘనంగా ముస్లింలు హిందువుల కలిసి మొహరం పండగ సంప్రదాయ పద్ధతుల్లో జరుపుకున్నారు. ఐదు రోజులుగా గ్రామంలో పీర్లను నుంచి ప్రత్యేక పూజలు చేశారు. మూడవ రోజైనా శుక్రవారం అగ్నిగుండ ప్రవేశం వైభవంగా నిర్వహించిన గ్రామస్తులు చివరి రోజైన ఆదివారం తిరుపతి రూరల్ మండలం కుంట్ర పాకం పంచాయతీ నాగూర్ కాలనీ గ్రామస్తులు పులి వేషాలతో గ్రామంలోని ప్రజలను ఆకర్షింప చేశారు. 30 సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఈ యొక్క వేడుకలను చూసేందుకు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొని ఈ యొక్క విన్యాసాలను తొలగించారు. వచ్చినవారికి గ్రామ ప్రజ లు అన్నదాన కార్యక్రమం తో పాటు త్రాగునీరుని ఏర్పాటు చేశారు.

## ఆగస్టు 3న కుప్పంకు రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ రాక

కుప్పం, జూలై 31, మనం న్యూస్: ఆగస్టు 3 న కుప్పం కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెస్ అకాడమి చైర్మన్ కొమినేని శ్రీనివాస రావు వస్తున్నారని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆగస్టు 3 వ తేదీన ఉదయం 10.30 గంటలకు కుప్పం ఆర్ బి అతిథి గృహం చేరుకుంటారు. అనంతరం కుప్పం పట్టణం లోని స్థానిక విలేకరులతో కలసి లోకల్ లో పర్యటిస్తారు. రాత్రికి కుప్పం నందు బస చేసి 4 న ఉదయం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లాకు బయలుదేరి వాళ్ళతా రని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మొగిలి ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు



బంగారుపాళ్యం, జూలై 31, మనం న్యూస్ : శ్రీ స్వయముగా వెలసియున్న మొగలిరేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం 7:30 గంటల నుండి 9 గంటల వరకు సర్ప దోష నివారణ పూజలు నిర్వహించినట్లు ఆలయ వంశపార ధర్మకర్త ఎంబి విజయకుమార్ కార్య నిర్వహణ అధికారి మునిరాజు వారి ఆధ్వర్యం లో ఆలయాన్ని శుభ్రపరచి ఆలయ అర్చకులు గంగా .దరం గురుకులు. రెడ్డప్ప. స్వామియేశ్వర గురుకుల. అష్టోత్తర గురుకుల. దండుపాని గురువులు. వారి ఆధ్వర్యంలో ఆలయా న్ని ఆలయాన్ని శుభ్రపరచి ఆలయానికి మండలంలోని మొగిలి. మొగలివా రిపల్లి. బంగారుపాళ్యం. ఇందిరమ్మ కాలనీ. కేజీ సత్రం. బండ్ల దొడ్డి. టేకుమంద. పొదల మడుగు. వెలుతురు చేయను. జిల్లాలోని చిత్తూరు. పలమనేరు. వీకోట. బైరెడ్డిపల్లి. కుప్పం. శాంతిపురం. జిల్లా గాని జిల్లా అన్నమయ్య జిల్లాలో తిరుపతి. మదనపల్లి. చిన్న గొట్టికల్లు. రాష్ట్రముగాని రాష్ట్రం తమిళనాడు. కర్ణాటక. ఇతర రాష్ట్రాల నుండి మహిళా భక్తులు భారీగా తరలివచ్చి మొగిలేశ్వర స్వామి ఆలయంలో సర్ప దోష నివారణ పూజలను ఘనముగా నేర్చుకున్నారు. అనంతరం మొగలిరేశ్వర స్వామి ఆలయానికి సోమవారం కాడముతో ఆలయంలో భక్తులు కిటకిటలాడింది ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది అన్ని వసతులు ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు పసుపు కుంకుమ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది కుమార్. మధు. బాలాజీ. భక్తులు పాల్గొన్నారు.

## దేశంలో పేదలకు రాజ్యాంగ హక్కులు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే

- వైసిపి, టిడిపిలు బిజెపి చేతుల్లో కీలుబొమ్మలు
- మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతా మోహన్



పూతలపట్టు, జూలై 31, మనం న్యూస్: వైసిపి టిడిపి పార్టీలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి కీలుబొమ్మలుగా తయారయ్యారని కాంగ్రెస్ మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింత మోహన్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు సోమవారం పూతలపట్టు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు ప్రభాకర్ ఆధ్వర్యంలో మండలంలోని పి కొత్తకోట, వసంతాపురం, బయటపల్లె మద్దిలేగారి పల్లె పంచాయతీలలో ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ధరలు, పన్నులు తగ్గించి, నిరుపేదలకు అప్పులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి, వైసిపి అబ్బా కొడుకులు పార్టీగా రాష్ట్రంలో మారిపోయిందన్నారు. రాజశేఖర్ రెడ్డి కొడుకని జగన్ మోహన్ రెడ్డికి ఓట్లు వేస్తే ప్రజలను పూర్తిగా పట్టించుకోలేదని నిరుపేదలకు ఇచ్చే కార్పొరేషన్ సైతం నీరుగార్చి పేదలు కడుపు కొడుతున్నాడని దుయ్యబట్టారు. ప్రస్తుతం అధిక ధరలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు టమేటా ధర కనీసం 20 రూపాయలు ఉండేది కాదని ప్రస్తుతం టమాటా 150 రూపాయలు పెరిగిందని తెలిపారు. దేశంలో పేదలకు రాజ్యాంగ హక్కులు కల్పించింది ఒక కాంగ్రెస్ పార్టీ అని ఆయన గుర్తు చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ మణిపూర్‌లో జరిగిన సంఘటనాలపై ఇంతవరకు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బడుగు బలహీనవర్గాలని ప్రధానమంత్రి పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. రాష్ట్రంలో దేశంలో పేద ప్రజలు బాగుపడాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్, పరదేశి, విక్టోరియా తదితరులు పాల్గొన్నారు.


## ఎంప్లాయిస్ సంఘ కార్యదర్శి కేవీకే రాజు పదవీ విరమణ






తిరుపతి, జూలై 31, మనం న్యూస్: తిరుపతి రైల్వే స్టేషన్లో విధులు నిర్వహిస్తూ జూలై 31 తారీఖున ఎంప్లాయిస్ సంఘ కార్యదర్శి కే బాలకృష్ణ రాజు పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఫేర్వెల్ పార్టీని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ నాయకులు అభిమానులు కుటుంబ సభ్యులు నిర్వహించారు. సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ యూనియన్ సహాయ ప్రధాన కార్యదర్శి భరణి భాను ప్రసాద్, గుంతకల్ డివిజన్ అధ్యక్షులు బి.బాబు, ఉద్యోగులు సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేవీకే రాజు రైల్వే తోని అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రైల్వే శాఖలో 1986లో కాజీపేటలోని రైల్వే శాఖలో నియమితులయ్యారు. పలు ప్రాంతాలలో పని చేస్తూ తిరుపతిలో రైల్వే స్టేషన్లో 37 సంవత్సరాలు విధులు నిర్వహించాడు. 1994 ఎంప్లాయిస్ సంఘులో మర్రి రాఘవయ్య ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎంప్లాయి సంఘ్ సభ్యత్వం చేసుకుని కీలక బాధ్యత నిర్వహించారు. తిరుపతి స్టేషన్ డైరెక్టర్ కుప్పల సత్యనారాయణ, రిటైర్డ్ రైల్వే అధికారి కుప్పల గిరిధర్ ప్రత్యేకంగా సన్మానించారు. రాజు సేవలకు గుర్తింపుగా రైల్వే వారోత్సవాల్లో పలు అవార్డులు అందించారు. సభకు హాజరైన పలువురు ప్రముఖులు, ముఖ్యులు రాజును అభినందించి పదవీ విరమణ తరువాత ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని కోరారు. సంఘ నాయకులు బిఎన్ రెడ్డి కులయ్యప్ప, జయకుమార్ శ్రీకాళహస్తి రైల్వే అధికారి వేణు, ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు పౌర్ణమి గరుడ సేవ



తిరుపతి, జూలై 31, మనం న్యూస్: అధిక శ్రావణ మాస పౌర్ణమి గరుడసేవ తిరుమలలో ఆగష్టు 1న జరుగనుంది. ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే.ఇందులో భాగంగా రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు.

# పుంగనూరును మరింత అభివృద్ధి చేస్తా

- పుంగనూరు పట్టణంలో 31 వార్డులలో 5 రోజుల పాటు సాగిన మంత్రి వార్డుబాట విజయవంతంగా పూర్తి
- అవసరమైన నిధుల మంజూరుకు మంత్రి కృషి
- 5వ రోజు వార్డు బాట లో భాగంగా సందర్శించిన 1, 2, 7, 8, 15, 31 వార్డులు
- 41 కోట్ల తో పుంగనూరులో మదనపల్లె - పలమనేరు రహదారి నిర్మాణం చేపట్టాం
- రూ.22 కోట్లతో ఇరిగేషన్ శాఖ ద్వారా కౌండిన్య నదికి మరమ్మత్తులు చేపడతాం
- రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూ గర్భ గనుల శాఖ మంత్రి







సోమల, జూలై 31, మనం న్యూస్: ముఖ్యమంత్రి వై. యస్.జగన్ మోహన్ రెడ్డి చొరవతో గత నాలుగున్నర సంవత్సరాల నుండి పుంగనూరు పట్టణం, చుట్టూ పక్కల అభివృద్ధి లో నిర్దిష్టమైన మార్పులు చూస్తున్నామని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూ గర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి తెలిపారు. వార్డు బాటలో భాగంగా 5వ రోజు సోమవారం 1, 2, 7, 8, 15, 31 వార్డులను సందర్శించిన మంత్రికి అడుగడుగునా మహిళలు మంగళ హారతులతో ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా 1, 31 వార్డులలో రూ.51 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజ్ కాలువ లకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... గత 5 రోజుల నుండి పుంగనూరు పట్టణంలో వార్డుబాట కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఇందులో భాగంగా ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులకు సూచనలు చేసామని,అందుకు అవసరమైన నిధుల మంజూరు కు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. పుంగనూరు పట్టణంలో కౌండిన్య నది రెండు పాయలుగా ప్రవహిస్తున్నదని, గత రెండు సంవత్సరాల క్రితం వచ్చిన ప్రకృతి విపత్తుల కారణంగా దెబ్బతిన్న కౌండిన్య, రాయలచెరువుకు సంబంధించి ఇరిగేషన్ శాఖ ద్వారా శాశ్వత ప్రాతిపదికన దాదాపు రూ.22 కోట్ల ఖర్చుతో పూడికలు, ఆక్రమణలు తొలగించి, కాంక్రీట్ లైనింగ్ చేయించి మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని, దీని మూలంగా పట్టణంలో మురికినీటి సమస్య తొలగుతుందని, ఈ కారణంగా పుంగనూరు మున్సిపాలిటీ మరోసారి జాతీయ స్థాయిలో పురస్కారాలు లభించే అవకాశం ఉన్నదని తెలిపారు. పట్టణంలో శాశ్వత త్రాగునీటి సమస్య పరిష్కారానికి రూ.13 కోట్లతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి ఓవర్ హెడ్ ట్యాంక్ లకు నీటి సరఫరా చేసి ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా నీటి సరఫరాకు ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి టెండర్ లను పిలవడం జరిగిందని తెలిపారు. పుంగనూరు బైపాస్ రోడ్డు నిర్మాణం తరువాత పట్టణంలోని పలమనేరు - మదనపల్లె రోడ్డు కొంత వరకు దెబ్బతిన్నదని దాదాపు రూ.41 కోట్లతో ఆధునీకరించి, వీధి లైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వార్డు బాటలో భాగంగా పట్టణంలో కొన్ని చోట్ల తారు రోడ్లు అవసరమని గుర్తించామని, దాదాపు ఒక కోటి రూపాయలు ఖర్చుతో తారురోడ్లు వేయించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్ లో ఉన్న అన్ని అభివృద్ధి పనులు రానున్న 5 నెలల్లో పూర్తి చేసేలా చర్యలు చేపడతామని, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యమంత్రి ఆశయం మేరకు గండికోట నుండి పైప్ లైన్ ద్వారా త్రాగునీటిని ఓవర్ హెడ్ ట్యాంక్ లకు నీటి నింపి మారుమూల గ్రామాలలోని ప్రతి ఇంటికి సైతం త్రాగునీటి సరఫరా చేయడం జరుగుతుందని, పనులు ప్రారంభించడం జరుగుతుందని, అతి త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని, గండికోట నుండి నీటిని తీసుకురాగలిగితే మెట్ట ప్రాంతాలైన తంబళ్లపల్లె, పీలేరు, మదనపల్లె, పుంగనూరు, పలమనేరు, కుప్పం వరకు నీటిని తీసుకు వెళ్ల వచ్చునని, అందుకు సంబంధించి మంజూరులను ముఖ్యమంత్రి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పనులు పూర్తి అయిన వెంటనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జెడ్పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, రాష్ట్ర జానపద కళల కార్పొరేషన్ ఛైర్మన్ కొండవీటి నాగ భూషణం, పికెఎం ఉడా ఛైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్, జిల్లా వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అమ్ము, మునిసిపల్ ఛైర్మన్ ఆలీం భాషా, మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్,ఎంపీపీ భాస్కర్ రెడ్డి, తహసీల్దారు సీతారాం, ఇతర సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు, నాయకులు పెద్దిరెడ్డి జింకా చలపతి, ఎంఆర్ సి రెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మణిపూర్ భాదితుల కోసం శాంతియుత ర్యాలీ




బుచ్చినాయుడు కండ్రిగ, జూలై 31, మనం న్యూస్ : మణిపూర్ భాధితుల కోసం పిడబ్ల్యు సి ఆర్ పి ఎ ఆధ్వర్యంలో బి ఎన్ కండ్రిగ లోని ఫాస్టర్లు ఆదివారం రాత్రి చర్చిలో ప్రార్ధనలు చేశారు. అనంతరం మణిపూర్లో అల్లర్లు సత్వరం రూపుమాపాలని కోరుతూ అందరూ ఫాస్టర్లు శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఫాస్టర్లు మాట్లాడుతూ మణిపూర్లో గిరిజనులు పై దాడులు చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం మతతత్వ అల్లర్లు ప్రేరేపిస్తుందని ఆరోపించారు కార్యక్రమం లో పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## బడికి వెళ్లడం ఇష్టం లేక విషం తాగిన విద్యార్థి

మదనపల్లి క్రైమ్, జూలై 31, మనం న్యూస్ : బడికి వెళ్లడం ఇష్టం లేక పదో తరగతి చదువుతున్న విద్యార్థి విషం తాగిన ఘటన ములకలచెరువు మండలంలో సోమవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి బాధితుని కుటుంబ సభ్యులు ములకలచెరువు పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని చీకటిమాని పల్లెకు చెందిన వెంకటేష్ కుమారుడు విజయ్(16) ములకలచెరువు లోని ఓ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో పాలు పోసి రావడానికి డిపోకి వెళ్లిన విజయ్ త్వరగా ఇంటికి రాకుండా ఉండి పోవడంతో బడికి ఆలస్యమౌతుందని తల్లిదండ్రులు మందలించారు. తనకు బడికి పోవడం ఇష్టం లేదని చెప్పిన విద్యార్థి ఇంట్లో ఉన్న విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు విద్యార్థి విజయ్ని 108 వాహనములో ములకలచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సలు అందించారు. అనంతరం అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా డాక్టర్లు మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలు కుంటున్నాడు. కేసు దర్యాప్తులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## గోశాల పశువుల కాపరిని కాటేసిన విష సర్పం



మదనపల్లి క్రైమ్, జూలై 31, మనం న్యూస్: కురబలకోట మండలంలోని అంగళ్లు మల్లయ్య కొండపై వెలసిన మల్లికార్జున స్వామి వారి గోశాల పశువుల కాపరి నీళ్ల అక్కులప్ప(66) ను ఆదివారం రాత్రి పశువుల దొడ్డి వద్ద పశువులను కట్టేస్తుండగా పాము కాటేసింది. తీవ్ర అస్వస్థతకు గురైన బాధితుడిని ఆలయ ఛైర్మన్ కృష్ణమూర్తి ప్రైవేట్ వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి మెరుగైన వైద్యం అందించి పరిస్థితి విషమించడంతో వెంటనే తిరుపతి రుయా ఆస్పత్రికి వెళ్లాలని డాక్టర్లు సూచించారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో హరిత భరిత కార్యక్రమం



చంద్రగిరి, జూలై 31, మనం న్యూస్ : చంద్రగిరిలో స్థానిక కొత్తపేట. శ్రీ చైతన్య పాఠశాలలో హరిత భరిత కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా సోమవా రం ప్రధానోపాధ్యా యులు జమీల్ భాషా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ పచ్చని చెట్లు-- ప్రగతికి మెట్లు అని వాటిని కాపాడడం బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. కాలుష్యం లేని ప్రగతిని రాబోయే తరాల వారికి అందించాలన్నారు. మొక్కలు నాటే అవశ్యకతను తెలిపే విధంగా, సామాజిక స్పృహను పెంపొందించేలా, విద్యార్థులు చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీన్ విజయ కుమార్, ఏవో కిషోర్, యాస్మిన్, రత్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాము కాటేసి యువతికి తీవ్ర అస్వస్థత



మదనపల్లి క్రైమ్, జూలై 31, మనం న్యూస్ : వ్యవసాయ పొలంలో పశువులకు గడ్డి కోస్తుండగా పాము కాటేసి ఓ యువతి పరిస్థితి విషమించిన సంఘటన ములకలచెరువు మండలంలో సోమవారం వెలుగు చూసింది. ఇందుకు సంబంధించి బాధితురాలి కుటుంబికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ములకలచెరువు మండలంలోని బురకాయలకోట పంచాయతీ, పాతపల్లికి చెందిన శంకర్ రెడ్డి కుమార్తె భవ్యశ్రీ (22) తన పొలంలో ఆదివారం సాయంత్రం పశువులకు గడ్డి కోస్తుండగా పాము కాటేసి తీవ్ర అస్వస్థతకు గురైంది. గమనించిన కుటుంబ సభ్యులు బాధిత యువతిని 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. అస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు ప్రథమ చికిత్సలు అందించి ఆమె పరిస్థితి విషమించడంతో వెంటనే తిరుపతి రుయాకు రెఫర్ చేశారు.

## ఘనంగా జడ్పీ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు



బంగారుపాలెం జూలై 31, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయ రెడ్డికి ఘనముగా జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెడుతున్న పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు. మిధున యువసేన అధ్యక్షులు సేవాదల సమితి అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి. కొత్తపల్లి వైఎస్ఆర్ పార్టీ యువ నాయకుడు మహేంద్ర పలువురు వైయస్సార్ పార్టీ నాయకులు సోమవారం ఆయన జడ్పీ ఆఫీసు నందు కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టి సాలవలతో సత్కరించారు. పూతలపట్టు నియోజకవర్గం శాసనసభ సభ్యులు శ్రీ డా! ఎం ఎస్ బాబు కార్యాలయం నందు జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ధనంజయ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎస్.బాబు ఆధ్వర్యంలో గజమాల మరియు భారీ కేక్ని కట్ చేసిన ధనంజయరెడ్డి ని శాలువాతో సన్మానించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.బాబు ఈ కార్యక్రమంలో బిఎంఆర్ అధినేత మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి,ఎం.ఎస్.ప్రవీణ్ సుగుణశేఖర్ రెడ్డి, రాజశేఖరరెడ్డి, జిల్లా సేవాదల్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, బాబి రెడ్డి, జిల్లా యువత ఉపాధ్యక్షుడు మహేంద్ర, కార్తిక్ రెడ్డి, పవన్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



కుప్పం, జూలై 31, మనం న్యూస్: గుడుపల్లి మండలం సంగనపల్లి గ్రామ పంచాయతీ జోగిండ్లు గ్రామంలో కృష్ణప్ప మరణించడంతో ఆయన దహన సంస్కారాలకుగాను వైఎస్సార్ పార్టీ తరుపున ఎమ్మెల్సీ భరత్ కృషితో వాళ్ళ కుటుంబ సభ్యులకు జడ్పీటీసీ కృష్ణ మూర్తి చేతులమీదగా 10వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగనపల్లి సర్పంచ్ అమర్నాథ్, చీకటిపల్లి వైస్సార్ పార్టీ ఇంచార్జ్ మంజు వైఎస్సార్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక స్వామివారిని దర్శించుకున్న చిత్తూరు జిల్లా జడ్జి



కాణిపాకం, జూలై 31, మనం న్యూస్: స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివా రిని చిత్తూరు జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి , స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం ఛైర్మన్ మోహన్ రెడ్డి ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, ఏఈఓ కృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# బడా రైతుల కోసం రాంగ్ సర్వే..!!

- హైవే బైపాస్ అలైన్మెంట్ తారుమారు
- హైకోర్టును ఆశ్రయించిన బాధితుడు
- పనులు నిలుపుదల చేయాలని ఆదేశాలు జారీ



కురబలకోట, జూలై 31, మనం న్యూస్ : బడా రైతులకు మేలు జరిగేలా సామాన్య మధ్యతరగతి రైతులకు అన్యాయం జరిగేలా హైవే అధికారులు బైపాస్ రోడ్డు సర్వే నిర్వహించారని బాధిత రైతులు మదనపల్లి ఆర్డీవో మురళికి సోమవారం ఫిర్యాదు చేశారు. అంతేగాకుండా ఈ విషయమై మదనపల్లె పట్టణానికి చెందిన కనసాని అర్జున్ రెడ్డి రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించడంతో తాత్కాలికంగా పనులు నిలుపుదల చేయాలని హైకోర్టు ఆర్డర్ కూడా పొందారు. బాధిత రైతు కనసాని అర్జున్ రెడ్డి, బాధిత రైతుల కథనం మేరకు.. ములకలచెరువు నుండి మదనపల్లె వరకు ఎన్ హెచ్ 42 రోడ్డు విస్తరణ (ఫోర్ వే ) పనులు రూ. 480 కోట్లతో సాగుతున్నాయి. భూసేకరణకు 2021లో కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ తొలి నోటిఫికేషన్ ఇచ్చింది. ఆతర్వాత 2022లో మలి నోటిఫికేషన్ ఇచ్చారు. న్యూఢిల్లీ మోర్త్ వారు రోడ్డు మ్యాపుతో పాటు విధి విధానాలు రోడ్డునిర్మాణ కొరకు అధికారులు ప్రొసీడింగ్స్ ఇచ్చారు. వీటిలో అంగళ్లు గ్రామ కస్బా 1061,1062, 1080, 1073 సర్వే నెంబర్లలో ఒకటిన్నర ఎకరం హైవే బైపాస్ కు పోతున్నట్లు నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. ఆతర్వాత అధికారులు ఎందుకనో మాస్టర్ ప్లాన్ అలైన్ మెంట్ మార్చారు. దీంతో కొందరి బడా రైతులకు లాభం మరి కొందరు సామాన్య మధ్య తరగతి వారికి శాపంగా మారింది. రాంగ్ ప్లాన్ తో బడా భూముల రైతుల భూములు పోకుండా పక్కనే ఉన్న 1061, 1060, 1062, 1069 లోని సర్వే నెంబరులో సామాన్య, మధ్యతరగతి భూములు ఒకటిన్నర ఎకరం పోయేలా మాస్టర్ ప్లాన్ మార్చి సర్వే లో మోసం చేశారని బాధిత రైతులు మండిపడుతున్నారు . అంగళ్లులో భూముల ధరలు కోట్లు పలుకుతున్నాయి. దీంతో తెలివిగా బడా రైతులు జాగ్రత్త వహించి ముందు చూపుతో వ్యవహరించినట్లు తెలుస్తోంది. తమ భూముల్లో పోయే హైవే బైపాస్ రోడ్డు ప్లాన్ మార్చి వాళ్ల భూములను కాపాడుకున్నట్లు విన్పిస్తున్నాయి. బడా రైతుల ప్లాన్ తో అన్యాయంగా భూములు కోల్పోవాల్సి వస్తున్నట్లు సామాన్య మధ్య తరగతి రైతులు చెబుతున్నారు. ముందు నిర్ణయించిన అలైన్మెంట్ ప్రకారమే బైపాస్ రోడ్డు వేయాలని మరోసారి సర్వే నిర్వహించాలని వారు కోరుతున్నారు. లేదంటే న్యాయపోరాటం తప్పదని హెచ్చరించారు. ఇందులో భాగంగా హైకోర్టును ఆశ్రయించి స్టే ద్వారా తాత్కాలికంగా పనులు నిలుపుదల చేస్తూ ఆర్డర్స్ పొందినట్లు బాధిత రైతుల్లో ఒకరైన కనసాని అర్జున రెడ్డి సోమవారం ఆర్డర్ పత్రాలను చూపారు. ఈ విషయమై ఆర్డీవో మురళి మాట్లాడుతూ ఈ సమస్యపై విచారణ జరపనున్నట్లు తెలిపారు

# ఎస్పీడీసీఎల్ సిజిఎం రషీద్ సేవలు అభినందనీయం



తిరుపతి, జులై 31, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ చీఫ్ జనరల్ మేనేజరుగా పదవీ విరమణ చేసిన ఎస్.హెచ్. రషీద్ సేవలు అభినందనీయమని ఆ సంస్థ డైరెక్టర్లు ఎన్.వి.ఎస్. సుబ్బరాజు, కె. శివప్రసాద రెడ్డిలు పేర్కొన్నారు ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సమావేశ మందిరంలో సోమవారం పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వక్తలు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో వినియోగదారులకు రషీద్ అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. సంస్థలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగపు జనరల్ మేనేరుగా కొనసాగుతున్న సందర్భంలో ఆయన తన బృందంతో కలిసి ఆన్ లైన్ హెచ్ టి బిల్లింగ్, ఎస్ ఏ పి, ఈ-ఆఫీస్ ను, విజయవాడ, గుంటూరులో స్కాడా సెంటర్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చేసిన కృషి అభినందనీయమన్నారు. పదవీ విరమణ పొందిన ఆయన కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. సిజిఎం హోదాలో పదవీ పదవీ విరమణ పొందిన ఎస్.హెచ్. రషీద్ మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో విధుల నిర్వహణలో తనకు సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను సంస్థ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్లు డిఎస్ వరకుమార్, వి. సురేష్ కుమార్, పి. అయూబ్ ఖాన్, డి.వి. చలపతి, కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని, ఓఎస్డీ ఎన్. శ్రీనివాసులు, జనరల్ మేనేజర్లు గోపాలకృష్ణ, పద్మ, శోభా వాలెంటీనా, రమణాదేవి, శారద, జానకిరామ్, మురళి, సురేంద్ర రావు, నాగరాజు, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ యం. కృష్ణా రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎన్. నరేంద్రనాథ్, ఎస్.జె. రామ్ మోహన్, వాసు రెడ్డి, వాసుదేవ రెడ్డి, అనంత ప్రసాద్, మహేశ్వర్ రెడ్డి, దామోదరం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు అందుబాటులో పల్లెవెలుగు బస్సులను నడపండి



శ్రీకాళహస్తి, జూలై 31, మనం న్యూస్: గ్రామీణ ప్రాంతాలకు అందుబాటులో పల్లెవెలుగు బస్సులను నడపాలని యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఆర్టీసీ డి ఏం కు వినతిపత్రం అందజేశారు. తిరుపతి హైవే 6- లైన్ రోడ్డు వేయడంతో బస్సులు నేరుగా హైవే మీద నుంచి వెల్లుతున్నాయయని అలా కాకుండా గ్రామాలకు అందుబాటులో ఉన్న రోడ్లపై పల్లెవెలుగు బస్సులను నడపాలని శ్రీకాళహస్తి ఆర్టీసి డిపో మేనేజర్ రాజవర్ధన్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మునిశేఖర్ మాట్లాడుతూ తిరుపతి - శ్రీకాళహస్తి కి రాకపోకలు గతంలో పల్లె వెలుగు బస్సులు పల్లెల మీదుగా కొనసాగిస్తుండడంతో అందరికీ అందుబాటులో ఉండేవన్నారు. హైవే పడ్డాక గత ఒక 15 రోజుల నుంచి పల్లె వెలుగు బస్సులు నేరుగా హైవే మీద నుంచి వెళుతున్నా యన్నారు. ప్రస్తుతం దిగువ మల్లవరం దగ్గర హైవే మీదుగా బస్సులు వెళ్లడం వలన పల్లెటూరు నుంచి కాలేజీకి వెళ్లే విద్యార్థులు ప్రజలు రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పల్లె వెలుగు బస్సులను సర్వీస్ రోడ్డు వైపు మళ్లించి పల్లెల మీదుగా రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకొని ప్రజలకు విద్యార్థులకు మేలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ నాగమణి, వాలంటీర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ బీమా చెక్కు పంపిణీ



చంద్రగిరి, జూలై 31, మనం న్యూస్ : మండల పరిధిలోని ఐతేపల్లి పంచాయతీలో పులితివారి పల్లి గ్రామానికి చెందిన ఇ.బాబు ఈనెల 29 వ తేదీన క్యాన్సర్ కారణంగా మరణించారు. సోమవారం మరణించిన అతని భార్య ఇ.రాధకు జగనన్న ప్రవేశపెట్టిన వైఎస్సార్ భీమా పథకం ద్వారా 1,00,000 లక్ష రూపాయలు చెక్కును సహాయం తక్షణమే అందించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మండల పార్టీ అధ్యక్షుడు టీ.దేవా రెడ్డి సర్పంచ్ ఫాజిల్లా, ఐతేపల్లి పార్టీ అధ్యక్షుడు కిషోర్, పులితివారి పల్లి పార్టీ అధ్యక్షుడు నాగరాజు, పంచాయతి సెక్రటరీ చంద్రబాబు, వైకాపా నాయకులు రాజశేఖర్ రెడ్డి, అంజాధ్, బాబు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు జగనన్న కంటి అద్దాలు



కురబలకోట, జూలై 31, మనం న్యూస్ : దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు జగనన్న కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఉచితంగా కంటి అద్దాలను అందజేస్తున్నట్లు మండల వైద్యాధికారి శ్రీధర్ అన్నారు. సోమవారం కురబలకోట జడ్పీ హైస్కూల్, చేనేతనగర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు అందజేయడం ద్వారా వారికి కొత్త వెలుగు ప్రసాదించినట్లేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ త్రివేణి, ప్రిన్సిపాల్ నీరజ. ఆప్తాలమిక్ అసిస్టెంట్ కనసాని రెడ్డెప్పరెడ్డి పాల్గొన్నారు.

## సంక్షేమ సంఘం అధ్యక్షులను త్రిలోక్‌ను ఘనంగా సన్మానించిన టిడిపి నేతలు



కుప్పం, జూలై 31, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీకి సంబంధించితెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా ముందుండి వాటిని పరిష్కరిస్తామని టిడిపి కుప్పం నియోజకవర్గ సంక్షేమ సంఘం అధ్యక్షులు త్రిలోక్ పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గ టిడిపి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎంపికైన త్రిలోక్‌ను కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపురంలో టిడిపి శ్రేణులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్రేన్ సాయంతో గజమాలతో త్రిలోక్‌ను సత్కరించారు. కుప్పం నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉండి వారితో కలిసి 2024లో చంద్రబాబుకు లక్ష మెజార్టీ లక్ష్యంగా పని చేస్తామని త్రిలోక్ పేర్కొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ అర్జీదారులకు అన్నదానం నిర్వహణ



శాంతిపురం, జూలై 31, మనం న్యూస్: కుప్పం నియోజకవర్గ ప్రజలకు సుపరిచితమైన జేపీ వెల్నెస్ ఫౌండేషన్ సేవలు ఇప్పుడు చిత్తూరు జిల్లా కేంద్రానికి పాకింది. గతంలో ఆ సంస్థ అధ్యక్షులు డాక్టర్ జయప్రకాష్ ఆధ్వర్యంలో శాంతిపురం మండల కేంద్రంలో 200 రోజులుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తమ సేవలను జిల్లా వ్యాప్తంగా విస్తృత పరుస్తున్నట్టు ఆయన ఇంతకు ముందే మీడియాకు తెలపగా ప్రస్తుతం ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో స్పందన గ్రీవెన్స్ అర్జీదారులకు, అక్కడి సిబ్బందికి , మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కలెక్టర్ షగిలి షన్మోహన్ చేతుల మీదుగా అన్నదానం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా దాదాపు 500మందికి జెపి వెల్నెస్ ఫౌండేషన్ ద్వారా అన్నదానం చేశారు. ఆ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాశ్ మీడియాతో మాట్లాడుతూ తమ జెపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా కలెక్టర్ కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం జరగడం చాలా ఆనందం కలిగించిందన్నారు. జిల్లా నలు మూలలనుండి వచ్చిన అర్జీదారులు సమయానికి భోజనం దొరకడంతో జెపి ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్. రాజశేఖర్, జిల్లా పరిషత్ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ అధికారి చిన్నారెడ్డి, ప్రముఖ న్యాయవాది జయకుమార్, జేపీ వెల్నెస్ ఫౌండేషన్ సిబ్బంది వెంకటేష్ లక్ష్మీనారాయణ, అశోక్,గణ, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

- సెప్టెంబరు 18 నుండి 26 వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు
- అక్టోబర్ 15 నుండి 23 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు
- పురటాసి మాసం సెప్టెంబర్ 18 నుండి అక్టోబర్ 17 వరకు
- భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు
- టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి



తిరుమల, జూలై 31, మనం న్యూస్: అధికమాసం కారణంగా ఈ ఏడాది సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో రెండు బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో, పురటాసి మాసం కూడా వస్తున్నందువల్ల భక్తుల రద్దీ అత్యధికంగా ఉంటుందని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి చెప్పారు. అన్ని విభాగాల అధికారులు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మంలతో కలిసి టీటీడీలోని అన్ని విభాగాల అధికారులతో సోమవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ, సెప్టెంబర్ 18 నుండి 26వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 15 నుంచి 23 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఒకటిన్నర నెల ముందుగానే ప్రారంభించినట్లు చెప్పారు. 15 రోజుల తరువాత, జిల్లా యంత్రాంగంతో సమీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన రోజుల్లో సెప్టెంబర్ 18న ధ్వజారోహణం ఉంటుందని, అదే రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ వేంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. ముఖ్యమైన రోజుల్లో 22న గరుడ సేవ, 23న స్వర్ణరథం, 25న రథోత్సవం, 26న చక్రస్నానం, ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. అదేవిధంగా నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 15న ప్రారంభమై 19న గరుడ వాహనం, 22న స్వర్ణరథం, 23న చక్రస్నానంతో వస్తాయని చెప్పారు. ఇంజినీరింగ్ పనులు, అన్నప్రసాదం, దర్శనం, వసతి, పోలీసు, కళ్యాణకట్ట, రవాణా, హెచ్డిపిపి, ఉద్యానవనం, వైద్యం, ఆరోగ్యం, శ్రీవారి సేవకుల సమన్వయంతో టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగం భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించినట్లు ఈవో తెలిపారు. పురటాసి మాసం, రెండు బ్రహ్మోత్సవాలు కలిసినందున, ఈ సంవత్సరం భారీ యాత్రికుల రద్దీని అంచనా వేస్తున్నామని ఈవో చెప్పారు. పురటాసి పవిత్ర మాసం సెప్టెంబర్ 18న ప్రారంభమై అక్టోబరు 17న ముగుస్తుందన్నారు. సెప్టెంబరు 23, 30, అక్టోబర్ 7, 14 తేదీల్లో పురటాసి శనివారాలు జరుగుతాయని, ఈ రెండు బ్రహ్మోత్సవాలు , పురటాసి శనివారాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనం కల్పించేలా ప్రణాళిక రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించామని తెలిపారు. ఎఫ్ ఎ సిఎవో బాలాజి , డిఎల్వో వీరబ్రాజు, సిఈ నాగేశ్వరరావు, ఎస్ఈ 2 జగదీశ్వర్రెడ్డి, అదనపు ఎస్పీ మునిరామయ్య , ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, వివిధ శాఖాధిపతులు, తిరుమల పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియాను అరికట్టాలి






- మృతి చెందిన కార్తీక్ ఆత్మ శాంతికి దీక్ష
- స్వర్ణముఖి నది పరివాహక ప్రాంత రైతుల బాగు కోసం నియోజవర్గ ప్రజలు క్షేమమే... నా లక్ష్యం
- పులివర్తి నాని అమరణ నిరాహార దీక్ష
- ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ప్రముఖ పార్టీలు , నాయకులు , కార్యకర్తలు, ప్రజలనుంచి వెల్లువెత్తుతున్న సంఘీభావం

చంద్రగిరి, జూలై 31, మనం న్యూస్ : చంద్రగిరి నియోజకవర్గంలో ఇసుక, ఎర్రచందనం, భూకబ్జాలు పిచ్చలవిడిగా జరుగుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి ఇటువంటి అక్రమం సంపాదనే... తన రాజకీయ ఎదుగుదలకు శ్రీకారం చుట్టారని చిత్తూరు పార్లమెంటు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. ఇసుక అక్రమ రవాణాదారులకు వైకాపా పార్టీ ఎమ్మెల్యే చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి అండతో పోలీసులు రక్షణలో అక్రమ ఇసుక దందా రవాణా జరుగుతుందని ప్రజలే విన్నవించుకుంటున్నారు. నియోజవర్గంలోని పాకాల, చిన్నగోట్టికల్లు, రామచంద్రపురం, యర్రావారి పాలెం, తిరుపతి రూరల్, మండలంలోని నాయకులు, కార్యకర్తలు చంద్రగిరిలోని స్థానిక టవర్ క్లాక్ కూడలికి భారీ సంఖ్యలో భారీ సంఖ్యలో తరలివచ్చారు. నాయకులు, కార్యకర్తలు కలసి పులివర్తి నాని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పులివర్తి నాని అమరణ నిరాహార దీక్ష శిబిరం చేపట్టడం జరిగింది. చంద్రగిరిలో ఉద్రిక్త పరిస్థితి చోటు చేసుకుంది. ఇసుక మాఫియా నుంచి చంద్రగిరిని కాపాడడం.... న్యాయం కోసం.... స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతం రైతుల బాగు కోసం... నియోజకవర్గం ప్రజలు క్షేమమే.... నా లక్ష్యం. ఇసుక మాఫియా అరికట్టాలి...! ఇసుక మాఫియా తీసిన గోతిలో పడి విద్యార్థి కార్తీక్ మృతిపై టీడీపీ నేత పులివర్తి నాని మనసు చలించి ఆయన ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. ఇసుక మాఫియా ఒక విద్యార్థి ప్రాణాలు బలితీసుకుంటే శవ రాజకీయాలు అంటారా . అని చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు పెట్రోల్ క్యాన్ తో ఆమరణ నిరాహారదీక్షకు దిగారు. న్యాయం కోసం ప్రాణం పోయేంత వరకు పోరాడుతానని ప్రకటించారు. అడ్డుకోవాలని చూస్తే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించారు. చంద్రగిరి నియోజకవర్గం ప్రజల భద్రత నియోజకవర్గ ఇన్చార్జిగా తనపై ఉందని నాని అన్నారు.ఇసుక మాఫియా తీసిన గోతిలో పడి విద్యార్థి కార్తీక్ మృతి చెందింది... ముమ్మాటికీ ఇది ప్రభుత్వ హత్యేనని ఆరోపించారు. కార్తీక్ తల్లితండ్రులను మభ్యపెట్టి భయపెట్టి శవ రాజకీయాలు అని చెప్పిస్తారా అని మండిపడ్డారు. స్వర్ణముఖిలో ఇసుక తోడేస్తే సమీప రైతులు నష్టపోతారని.... తీసిన గోతుల వల్ల ప్రమాదాలు జరుగుతాయని నెల రోజులుగా మా నాయకులు నెత్తీనోరూ మొత్తుకుంటున్నా పోలీసులు స్పందించపోగా 24 మంది పై కేసులు పెట్టిన విషయం మరచిపోయారా అని ప్రశ్నించారు. ప్రజల కోసం రైతులు కోసం పోరాటాలు చేస్తే శవ రాజకీయాలంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామాపురంలో డంపింగ్ యార్డ్ తరలింపు కోసం ఎమ్మెల్యే చేసింది చెత్త రాజకీయం కాదా.... అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలుగా ఆ డంపింగ్ యార్డును మార్చలేదు కదా అక్కడే వుందిగా... అని మండిపడ్డారు. రాయలచెరువు కట్ట సమయంలో చాపర్ హెలికాప్టర్ రాజకీయాలు చేసింది ఎవరు...? ఇసుక మాఫియాపై కేసులు సహకరించిన అధికారులను సస్పెండ్ చేసే వరకు పోరాటం కొనసాగిస్తానని చంద్రగిరి టీడీపీ ఇన్చార్జి పులివర్తి నాని తెలిపారు. మరోవైపు పులివర్తి నాని చేపడుతున్న ఆమరణ నిరాహార దీక్షకు పలు పార్టీ నాయకులు శిబిరం వద్దకు చేరుకుని సంఘీభావం తెలుపుతున్నారు. ఈ సంఘీభావం తెలిపిన వారిలో తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ నగిరి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్, పూతలపట్టు మురళి, మోహన్, సిపిఐ నాయకులు మురళి, పెంచలయ్య, దళిత నాయకులు బాదురు యల్లయ్య, పరమేశం, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## విషం తాగి వాలంటీర్ ఆత్మహత్యాయత్నం



మదనపల్లి క్రైమ్, జులై 31, మనం న్యూస్ : ఐదేళ్ల క్రితం చనిపోయిన భర్త గుర్తుకు రావడంతో మనస్తాపం చెంది ఓ గ్రామ వాలంటీర్ విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. సోమవారం మదనపల్లి మండలంలో చోటుచేసుకున్న ఘటనపై బాధితురాలు కుటుంబీకులు రూరల్ పోలీసుల కథనం ఇలా ఉంది. అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలంలోని కోటవారిపల్లి పంచాయతీ పాకాలవారిపల్లికు చెందిన లేట్ మణికంఠ భార్య ఎం.భవిత (23) పెంచుపాడు పంచాయతీ, కొండమీద ఎల్లికి గ్రామ వాలంటీర్‌గా పని చేస్తోంది. ఈ నేపథ్యంలో ఐదు సంవత్సరాల క్రితం చనిపోయిన భర్త గుర్తుకు రావడంతో మనస్థాపానికి గురై విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి బాధితురాలిని చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిక తరలించగా ఆసుపత్రిలో అత్యవసర విభాగం వైద్యులు మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటోంది. ఘటనపై రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కథ చెబుతారా-- ఊ కొడతాం...!

- తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యంతో



చంద్రగిరి, జూలై 31, మనం న్యూస్ : కథ చెబుతారా- ఊ కొడతాం- ! అనే కార్యక్రమం తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యంతో సోమవారం శ్రీ పద్మావతి జిల్లా పరిషత్ బాలకోన్నత పాఠశాలలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి భద్రావతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ క్రమంలో పురాణ ఇతిహాస కథలైనా క్షీరసాగర మధనం, భక్త ప్రహ్లాద చరిత్ర కథలు విద్యార్థులకు వినిపించారు. మండల విద్యాశాఖ అధికారిణి 1 శ్రీ వరం లలిత కుమారి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ 1000/లు, రెండవ బహుమతి రూ750/లు, మూడో బహుమతి రూ500/లు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ రమాదేవి, ఉపాధ్యాయులు హరి, రమేష్, తిరుమల తిరుపతి దేవస్థానం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినము

## ఆగష్టు 10, 17 వ తేదీలలో పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లాలోని 1సం. నుండి 19 సం.ల పిల్లలందరికీ శత శాతం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ జరగాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్




తిరుపతిటౌన్, జూలై 31, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం- 2023 ను వైద్య ఆరోగ్య శాఖ మరియు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం కింద ఆగష్టు 10 మరియు 17 వ తేదీలలో పకడ్బందీగా నిర్వహించి జిల్లాలోని 2 సం.నుండి 19 సంవత్సరాల పిల్లలకు అందరికీ 400 ఎంజీ, ఆల్బెండజోల్ 1-2 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ 200 ఎం.జి మాత్రలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ డి.కె బాలాజీ అన్నారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం- 2023 పోస్టర్ ను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు, ఉన్నత విద్యాలయాలు అంగన్వాడీ కేంద్రాలు గురుకుల పాఠశాలలు, బడి బయటి పిల్లలకు ఆగష్టు 10 మరియు 17 వ తేదీలలో ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలకు వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ, డి.ఆర్.డి.ఏ., జిల్లా ప్రజా పరిషత్, మున్సిపల్ కమీషనర్లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ, వసతి గృహాల అధికారులు మరియు సంబంధిత వైద్యాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని వంద శాతం అమలు చేసేలా చూడాలని తెలిపారు. జిల్లాలోని 2444 అంగన్వాడి కేంద్రాలలోని (0-5సం.) పిల్లలు, ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 2693 మంది (6-15సం.) పిల్లలు, ప్రభుత్వ, ప్రభుత్వం చే గుర్తించబడిన, ప్రైవేటు జూనియర్ కళాశాలలు, ఐటిఐ తదితర 158 కళాశాలల లోని (16-19 సం.) పిల్లలు మరియు పాఠశాలలో నమోదు కాని 10-19 సంవత్సరాల పిల్లలకు వెరసి మొత్తం సుమారు 4 లక్షల పై చిలుకు మంది పిల్లలకు ఈ మాత్రలు మధ్యాహ్నం ఆహారం తీసుకున్న తర్వాత, ఒక సంవత్సరం నిండిన వయసు గల పిల్లలకు సగం మాత్ర (200ఎంజీ) ఇవ్వాలని, 2 సం. నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర (400 ఎంజీ) చొప్పున మాత్రలు చప్పరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య అధికారులు, మండల పరిధిలో మండల విద్యా శాఖాధికారులు, అంగన్వాడీ ప్రాజెక్టు అధికారులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీహరి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి శాంతా కుమారి, డి.పి.ఓ. రాజశేఖర రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ హరినాథ్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వినాయకుని సన్నిధిలో సినీ నటుడు తనికెళ్ళ భరణి



కాణిపాకం, జూలై 31, మనం న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాక వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకునేందుకు సినీ నటుడు తనికెళ్ల భరణి కుటుంబ సమేతంగా విచ్చేశారు వీరికి ఆలయ మర్యాదలతో ఆల ఇన్స్పెక్టర్ బాబు దర్శన ఏర్పాటు చేశారు అనంత రం ఆలయ అలంకార మండపంలో వేద పండితులచే ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేష వస్త్రాలు అందించారు ఈ కార్యక్ర మంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# మరమ్మతులు చేసేది ఎప్పుడో

- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న 8 గ్రామాల ప్రజలు..





కరకగూడెం, జూలై 31(మనం న్యూస్): భారీ వర్షాలకు కరకగూడెం మండల పరిధిలోని పెద్దవాగుపై నిర్మించిన బ్రిడ్జి ముందుభాగం 45 అడుగులకు కోతకు గుర్రై ప్రధాన రహదారి పూర్తిగా కొట్టకపోయింది. దీంతో వట్టం వారి గుంపు గ్రామపంచాయతీ సిరమళ్ళ గ్రామపంచాయతీలో గల ఎనిమిది గ్రామాల ప్రజలు రాకపోకలు నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరకగూడెం ప్రధాన కేంద్రంగా నిత్యవసర వస్తువులు వ్యవసాయ ఆధారిత వస్తువులు ట్రాక్టర్లు జెసిపిలు తదితర వాహనాలు రాక ప్రజలు అవస్థలు పడుతున్నారు. బ్యాంకుకు వెళ్లాలన్న వాగులో మోకాళ్ళ బంటి నీటిలో దాటవలసి వస్తుంది. అత్యవసరమైతే ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతుంది. రాత్రి ప్రయాణం అంటే సాహసంతో కూడిన యాత్ర అని ప్రజలు చర్చించుకుంటున్నారు. వర్షాలు తగ్గి నాలుగు రోజులు గడుస్తున్నా మరమ్మత్తులు చేపట్టకపోవడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. చిన్నపిల్లలు, బాలింతలు వాగు దాటాలంటే భయపడుతున్నారు. ప్రైవేట్ బడుగులకు పోయే పిల్లలు ఇంటి వద్దనే ఉంటున్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉండడంతో అత్యవసరమైతే పరిస్థితి ఏంటి అని ప్రజలు మదన పడుతున్నారు. ఉన్నతాధికారులు సర్పంచులు స్పందించి రాకపోకలు జరిగే విధంగా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## నేడు అర్ధగిరి స్వామిలో ఆలయంలో పౌర్ణమి వేడుకలు



బంగారుపాలెం/తవణంపల్లి, జూలై 31, మనం న్యూస్ : తవణంపల్లి మండలంలోని శ్రీ అర్ధగిరి వీరాంజనేయ స్వామి పౌర్ణమి వేడుకలను ఆలయ చైర్మన్ కార్య నిర్వహణ అధికారి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు వీరాంజనేయ స్వామి పవన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ అర్ధగిరి వీరాంజనేయ స్వామి దేవస్థానం ,అరగొండ గ్రామం, తవణం పల్లి మండలం ,చిత్తూర్ జిల్లా .శ్రీ స్వామి వారి దేవస్థానం నందు కోసం 01-08-2023 వ తేదీ మంగళ వారం పౌర్ణమి సందర్భముగా ఉదయం 9 గంటలకు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు ,అలంకరణ చేయుదురు. 11 గంటలకు శ్రీ ఆంజనేయ సుదర్శన హోమం నిర్వహించెదరు. రాత్రి 8 గంటలకు శ్రీ స్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించబడును. వచ్చిన భక్తులకు అన్నదానము, ఉచిత ప్రసాదములు అందజేయబడును. దేవస్థానం నందు ప్రత్యేక పూల అలంకరణ, విద్యుత్ అలంకరణ, చేయడం జరిగినది. రాత్రి అంతయు చెక్క భజనలు ,హరికథలు మదనపల్లె వారిచే శ్రీ రామాంజనేయ యుద్ధం వీధి నాటకము, నరసింహన పల్లె వారిచే వస్త్రభరణం వీధి నాటకము నిర్వహించబడును. భక్తులు విరివిగా పాల్గొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు.

## సంక్షేమ పథకాలే వైసిపి ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నాయి

- ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు



పూతలపట్టు, జూలై 31, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నాయని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. వైయస్సార్ గడపగడప కార్యక్రమంలో భాగంగా పూతలపట్టు మండల కేంద్రంలోని సచివాలయం 2 పరిధిలోని గ్రామాల్లో సోమవారం ఆయన పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించే పథకాల గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా అర్హులు అందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని ఆయన తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సమక్షేమ పథకాలు అందుతున్నాయని దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు 2024లో జగన్మోహన్ రెడ్డిని మరో మారు ఆశీర్వదించాలని ప్రజలను కోరాడు. సామ నత్తం గ్రామంలో అభిమానులు క్రేన్ సహాయంతో గజమాలను వేసి ఎమ్మెల్యేని సత్క రించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ద్వారకనాథరెడ్డి, మురళీ కృష్ణ, జడ్పిటిసి దేవిక, సర్పంచులు మాస్లమని, ఎమ్మెస్ మనీ, రామ తులసి, ప్రవీణ్ కుమార్, భాస్కర్ నాయుడు, ఉప సర్పంచ్ లోకనాథ్ రెడ్డి, ఎంపీటీసీలు లావణ్య, యతీష్, కో ఆప్షన్ సభ్యులు ఖాదరవల్లి, పారిశ్రామికవేత్త జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు తలుపులపల్లి బాబు రెడ్డి, రాజారత్నం రెడ్డి, కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, సచివాలయాల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ ఉమాపతి, ఎంపీడీవో గౌరీ, తాసిల్దార్ విజయభాస్కర్, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు జయచంద్ర రెడ్డి, నాయకులు షణ్ముగం, నాగరాజు, రాజేంద్రయ్య, బాలాజీ, రామమూర్తి, అమర్నాథ్, వెంకటేష్, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహా లక్ష్మి మహా యాగం

- నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు




తిరుపతి, జూలై 31, మనం న్యూస్ : తిరుపతి పుణ్యక్షేత్రంలో పురుషోత్తమ మాస మహోత్సవం మహా లక్ష్మి మహా యాగంను నిర్వహిస్తున్నట్లు ఉత్తర భారతదేశానికిచెందిన జులారియా పీఠాదిపతి గన్నా యామాచార్య మహారాజ్ స్వామీజీ పేర్కొన్నారు. తిరుపతి కొర్లగుంట యాగశాలలో జరిగిన మీడియా సమావేశంలో జగద్గురు రామానుజాచార్య, జులారియా పీఠాదపతి గన్నాయామాచార్య మహారాజ్ స్వామీజీ మాట్లాడుతూ ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో ఆగస్టు 3 తేదీ నుండి 9వ తేదీ వరకు ఆరు రోజులపాటు పురుషోత్తమమాస మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పురుషోత్తమమాస మహోత్సవంలో భాగంగా పెద్ద ఎత్తున మహా లక్ష్మి మహాయజ్ఞంను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యాగ మహోత్సవంలో 225 కుండలను ఏర్పాటుచేసి ,వెయ్యిమంది వేద పండితులచే హోమ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు స్వామీజీ పేర్కొన్నారు. ప్రపంచ శాంతిని కోరుతూ లోక కళ్యాణార్థంప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఈయాగ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గన్నాయామాచార్య మహారాజ్ స్వామీజీ తెలిపారు. అనంతరం అలైన్ ఇన్స్టిట్యూట్ నవీన్ మహేష్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోని శ్రీ రామానుజ చార్య సాంప్రదాయాలను స్వామీజీ తు.చ తప్పకుండా అనుసరిస్తున్న విధానాన్ని గుర్తు చేశారు. ఈ పీఠానికి 600 సంవత్సరాల గణ చరిత్ర ఉందన్నారు. తిరుపతిలో ఈ మహా విజ్ఞాన్ని 2020లో చేయాల్సి ఉందని అయితే కరోనా పరిస్థితులలో చేయలేకపోయామని తెలిపారు. హరిద్వార్ ఉజ్జయిని త్రిపుర లాంటి ప్రాంతాల్లో యజ్ఞం చేశామని శ్రీవారి పాదాల చెంత ఈ యజ్ఞం చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు వచ్చామన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రోగ్రాం కోఆర్డినేటర్ గిరిధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 8 మంది కమిటీ సభ్యులతో కూడిన బృందం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణాపై ఎందుకీ వివక్ష

- తెలంగాణాకు కేంద్రీయ విద్యాలయాలేవి?
- ఐదేళ్లలో ఒక్కటి మంజూరు లేదు
- ఖాళీల భర్తీ ఏన్నడో...
- కేంద్ర ప్రభుత్వాన్ని లిఖితపూర్వకంగా ప్రశ్నించిన నామ



ఖమ్మం, జూలై 31(మనం బ్యూరో) : తెలంగాణాలో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న తీవ్ర వివక్ష పట్ల బీఆర్ఎస్‌లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత ఐదేళ్లలో తెలంగాణాలో ఒక్క కేంద్రీయ విద్యాలయాన్ని కూడా ఎందుకు ఏర్పాటు చేయలేదని ఎంపి నామ కేంద్రాన్ని లిఖితపూర్వకంగా ప్రశ్నించారు .గత ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా ఎన్ని కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేశారు? రెగ్యులర్ టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు ఎన్ని ఖాళీగా ఉన్నాయో తెలియజేయాలని కోరగా అందుకు కేంద్ర విద్యా శాఖా మంత్రి ఇచ్చిన సమాధానం సక్రమంగా లేదని అన్నారు. 2018 -19 నుంచి నేటి వరకు తెలంగాణాలో ఒక్క కేంద్రీయ విద్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయలేదన్నారు. 2018-19లో కేవలం రెండు కేంద్రీయ విద్యాలయలను మాత్రమే మంజూరు చేశారన్నారు. 2018 -19లో దేశ వ్యాప్తంగా 16 , 2019 -20లో 36, 2020 -21లో 10, 2021-22లో 3, 2022 -23లో 5 కేంద్రీయ విద్యాలయాలు ప్రారంభించి, తెలంగాణాను పూర్తిగా విస్మరించడమేమిటని ప్రశ్నించారు. కేంద్రీయ విద్యాలయాల్లో పోస్టులు భర్తీ చేయకపోవడంతో పెద్ద ఎత్తున ఖాళీలు పేరుకుపోవడం వల్ల విద్యాబోధనపై ప్రభావం పడుతుందన్నారు. ఇప్పటి వరకు టీచింగ్‌కు సంబంధించి 13, 562 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, నాన్ టీచింగ్ పోస్టులు 1772 వరకు ఉన్నాయని చెప్పారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి ఖాళీ పోస్టుల భర్తీ చేయడం తో పాటు తెలంగాణాలో నూతనంగా కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు చేసి, పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు విద్యను అందుబాటులో ఉంచాలని నాగేశ్వరరావు ఎంపీ నామ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.కొత్త వాటిని ఏర్పాటు చేయకుండా, ఉన్న ఖాళీలు భర్తీ చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.కేంద్ర విద్యా శాఖా మంత్రి అన్నపూర్ణా దేవి సమాధానం ఇస్తూ ఖాళీల భర్తీకి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు.

## ప్రతి ఏడాది గోదావరితో గోస

- సర్వం కోల్పోతున్న ప్రజలు



బూర్గంపహాడ్, జూలై 31 (మనం న్యూస్): గోదావరికి గత ఏడాది జులైలో భారీ వరద వచ్చి ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. తాజాగా వచ్చిన వరద వారిని మళ్లీ దెబ్బతీ సింది. ఇలా తరచూ దెబ్బమీద దెబ్బపడి కోలుకోలేకుండా చేస్తోంది. గత ఐదు దశాబ్దాల్లో గోదావరి వరదను పరిశీ లిస్తే సరాసరిన ప్రతి ఏడాదికి నది సమీపంలోని బూర్గంపాడు, రెడ్డి పాలెం, సారపాక, ఇరవెండి, మొండికుంటా గ్రామాల్లో వరదలు వలన నష్ట పోయిన కుటుంబాలే ఉన్నాయి. సమస్య తీవ్రంగా వేధిస్తోంది. 50 సంవత్సరాల్లో 20 సార్లు కన్నీటిని మిగిల్చింది. 2022 జులై 16 గోదావరి భద్రాచలం వద్ద 72.3 అడుగుల స్థాయిలో ప్రవహించి అనేక గ్రామాలను నీట ముంచింది. ఇలా 70 అడుగులకు మించి ప్రవహించడం అది మూడోసారి. నిరుడు భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో పలుగ్రామాలకు చెందిన వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేశారు. అనేక కుటుంబాలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయాయి. మళ్లీ ఈ ఏడాది 55 అడుగుల నీటి మట్టం దాటడంతో లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. పలు గ్రామాలు ముంపు ప్రభావానికి గురయ్యాయి. చెరువులకు గండ్లు పడటం, రోడ్లు, ఇళ్లు దెబ్బ తినడంతోపాటు వందల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వేల మందిని పునరావాస ప్రాంతాలకు తరలించారు. ఇలా మండలంలో ప్రతి సంవత్సరం ఏదో మేరకు వరద ప్రభావా నికి గురవుతుండగా, రెండు మూడేళ్లకోసారి నష్టం చాలా తీ వ్రంగా ఉంటోంది. వరద ముంపు నివారణకు తీసుకోవా ల్సిన చర్యపై గత ఏడాది సెప్టెంబరులో ఈఎన్సీ (ఓఅండ్ఎం) నా గేంద్రావు చైర్మన్గా, ముగ్గురు చీఫ్ ఇంజినీర్లు, మరో కన్సల్టెన్సీ సంస్థతో ప్రభుత్వం నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ నదికి కుడి, ఎడమల వైపులు పొడవున కరకట్టలు ని ర్మించడానికి ప్రభుత్వం ప్రతిపాదనలను చేసింది. ఇది కార్య రూపం దాల్చేది ఎప్పుడు అని వరద బాధిత ప్రాంతాల్లో ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

# ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ



- రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు

ఏన్కూరు, జూలై 31(మనం న్యూస్) : పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎంపీ నామ నాగేశ్వరరావు అని రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఏన్కూరు మార్కెట్ యార్డులో సోమవారం నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వం..సౌజన్యంతో ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్లకు పెద్ద ఎత్తున ఖాకీ చొక్కాలను నల్లమల, స్థానిక నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిత్యం జిల్లా వ్యాప్తంగా నామ ముత్తయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు భారీ ఎత్తున ఖాకీ చొక్కాలు పంపిణీ చేస్తూ వారి ఆదరణ చూరగొంటు న్నారని చెప్పారు. నామకు నిత్య కష్ట జీవులు ఆటో డ్రైవర్లంటే ఎంతో ఇష్టమని, ప్రతి ఎన్నికల్లోనూ ఆటో కార్మికులు నామ వెన్నంటే ఉంటూ మంచి మెజార్టీతో గెలిపిస్తున్నారని అన్నారు. నామ కార్మిక పక్షపాతి అన్నారు. కార్మికులు ముఖ్యంగా ఆటో డ్రైవర్లంటే ఆయనకు ఎనలేని మక్కువ అని, అందుకే ఏది చేయాలన్నా వారికే ప్రథమ ప్రాధాన్యత ఇస్తుంటారని చెప్పారు.నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా కోట్ల విలువైన సేవా కార్యక్రమాలు నిర్వహించి, పేద వర్గాల మన్ననలు పొందడం జరుగుతుందని చెప్పారు. అడిగిన వారికి లేదనకుండా సేవ చేస్తున్న ఘనత నామ ముత్తయ్య ట్రస్ట్‌కే దక్కుతుందన్నారు. ఎంపీ నామ ఒక వైపు ట్రస్ట్ నుంచి మరో వైపు ఎంపీగా పెద్ద ఎత్తున సేవలందిస్తూ ప్రజల్ని అన్ని విధాలా అదుకుంటున్న చరిత్ర నామాది అని నల్లమల అన్నారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు జెట్పీటీసీ బాదావత్ బుజ్జి, మండల పార్టీ అధ్యక్షులు బాణోత్ సురేష్, కార్యదర్శి సాయిన్ని నాగయ్య, రైతు బంధు మండల సమన్వయ సమితి అధ్యక్షులు మేడా ధర్మారావు, ఏన్కూరు సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, దిశ కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, గార్లోడ్డు దేవస్థానం చైర్మన్ భూక్యా చందూలాల్, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా లాలు, నాయకులు నామ వెంకయ్య, నాగేశ్వరరావు, సుధాకర్, ధర్మా, శివకృష్ణ, ఆరెం నాగేశ్వరరావు, యూత్ నాయకులు షేక్ బాజీ, షేక్ చాంద్ పాషా, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాపై అవగాహన




ఖమ్మం ,జూలై 31(మనం న్యూస్) : మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.పద్మావతి మాట్లాడుతూ మనవ అక్రమ రవాణా ను వ్యతిరేకించుట కోసం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారు తమ కాలేజీ లో అవగాహన కార్యక్రమం చేయడం చాల సంతోషంగా ఉందన్నారు. మానవ అక్రమ రవాణాపై అంతా చాలా అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థుల్లో ప్రజల్లో అవగాహన పెరగాలని ఆమె అన్నారు అన్నారు. డిహెచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ ఎస్డి సమ్రీన్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాపై అంతా చాలా అప్రమత్తంగా ఉండాలని, మానవ అక్రమ రవాణా గురించి విద్యార్థులకు వివరించారు. దీనిని అంతా ఐక్యంగా ఎదుర్కోవాలన్నారు. బాలికల అక్రమ రవాణా పెద్ద నేరమని, అటువంటి వారికి కఠిన శిక్షలు తప్పవనిషీ టీమ్ ఏఎస్ఐ నరేందర్ రావు అన్నారు. ఈ కార్యక్రమం లో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి .పద్మావతి ఎన్ఎస్ఎస్ పిఓ రామకుమార స్వామి, మర్జియానా, డిహెచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ ఎస్డి సమ్రీన్, పగిడిపల్లి ప్రమీల, షీటీమ్ ఏఎస్ఐ నరేందర్ రావు, భరోసా కోఆర్డినేటర్ జి. రాజకుమారి, సఖి అడ్మిన్ కె. సరిత, శక్తి సదన్ సూపరింటెండ్, ప్రభావతి మరియు ఏహెచ్‌టియుడి నరసింహారావు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి

- హెల్త్ కార్డులు, నివాస స్థలాల పంపిణీకి చర్యలు తీసుకోండి
- టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ
- జిల్లా వ్యాప్తంగా ఐజెయు పోస్టుకార్డు ఉద్యమం విజయవంతం



ఖమ్మం, జూలై 31(మనం బ్యూరో) : ఉద్యమకారునిగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసిఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను తక్షణం నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టాలని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా హెల్త్‌కార్డులు లేక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన ఫలితం లేకపోయిందన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ఖమ్మంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమాన్ని ఆయన ప్రారంభించారు. హెల్త్ కార్డులు, జర్నలిస్టులకు నివాస స్థలాలు పంపిణీ జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి స్వయంగా పోస్టుకార్డులు రాసే కార్యక్రమాన్ని ఐజేయు తీసుకున్న విషయం విధితమే. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాంనారాయణ మాట్లాడుతూ పేరుకే హెల్త్ కార్డులు ఉన్నాయని అవి ఎక్కడ ఏ ఆసుపత్రిలోనూ చెల్లుబాటు కావడం లేదన్నారు. కొంత మందికి అసలు హెల్త్ కార్డులు జారీ కాలేదన్నారు. చూసుకోవడానికి తప్ప ఆపదలో ఆదుకునే పరిస్థితిలో హెల్త్ కార్డులు లేవని ఆయన స్పష్టంచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అనారోగ్యాల బారిన పడి పలువురు ప్రాణాలు కోల్పోయారని రాంనారాయణ తెలిపారు. తక్షణం హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఖమ్మంలో జర్నలిస్టుల నివాస స్థలాల సమస్యకు పరిష్కారం చూపిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్కుమార్కు టియుడబ్ల్యూజె (ఐజెయు) కృతజ్ఞతలు తెలుపుతుందన్నారు. ఆయన కృషి ప్రశంసనీయమని రాంనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలలో, నియోజక వర్గ కేంద్రాలలో పని చేస్తున్న జర్నలిస్టులందరికీ నివాస స్థలాలు పంపిణీ చేసేవిధంగా స్థానిక శాసన సభ్యులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అందరికీ నివాస స్థలాలు ఇచ్చేవిధంగా జీవోను విడుదల చేయాలని ఆయన కోరారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమానికి జిల్లా వ్యాప్తంగా మంచి స్పందన లభించింది. దాదాపు అన్ని మండలాల్లోనూ ఈ కార్యక్రమం స్థానిక యూనియన్ నేతలు చేపట్టారు. ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటే శ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి శివానంద, రాష్ట్ర నాయకులు సర్వనేని వెంకట్రావు, సామినేని కృష్ణమురారి, నగర అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు నలజాల వెంకట్రావు, ఎస్కె మోహినుద్దీన్, వై. జనార్ధనాచారి, తాళ్లూరి మురళి, ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, నగర కోశాధికారి రాయల బసవేశ్వరరావు, యూనియన్ నాయకులు మేడి రమేష్, సత్యనారాయణ, కళ్యాణ్, ఏలూరి వేణుగోపాల్, కమటం శ్రీనివాస్, మధులత, సాగర్ రెడ్డి, మురళీధర్రెడ్డి, తాళ్లూరి వెంకటేశ్వరరావు, గడల నర్సింహారావు, మణికుమార్, రాంబాబు, ప్రసాద్, శ్రీధర్, రాయల సతీష్, కిరణ్, మాధవరావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బాధితులకు టార్పాలిన్లు పంపిణీ



వనపర్తి ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : ఇటీవల కురిసిన వర్షాలకు ఇళ్లు పడిపోయిన, దెబ్బతిన్న బాధితులకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో టార్పాలిన్లు, ఒక రగ్గు, వంట సామాగ్రిని తాటిపాముల గ్రామస్తులకు సోమవారం పంపిణీ చేశారు. తాటిపాముల గ్రామానికి చెందిన బండారు రాముడు, గంధం కాశీ, మంగలి గోపాల్, బోయ నాగేష్, బోయ కైతు, దాడి జైపాల్ రెడ్డిల ఇళ్లు వర్షాలకు పడిపోవడం, దెబ్బతినడం జరిగింది. విషయం తెలుసుకున్న జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ కుతుబుద్దీన్, సభ్యులు కలాం పాషలు స్పందించి రెడ్ క్రాస్ ప్రతినిధి రాజేందర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాటిపాముల గ్రామం బిఆర్ఎస్ నాయకులు గంధం విష్ణు, బండారు రాములు, అంకె యాదగిరి, ఖిల్లాఘనపురం సీనియర్ నాయకులు మామిడి మాడ గోవర్ధన్ రెడ్డి, బలిజపల్లి శరత్ కుమార్, తోట వెంకటస్వామి, దాడి శశిరెడ్డి, గంధం బాలస్వామి, బాలకిష్టి, భీసన్న, ఎర్రకండ్ల బాలస్వామి, తైనమోని రాజు, గోపులాపురం బాలమ్మ, మాసమ్మ, బోయ బుడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు. ఆపదలో మానవతా దృక్పతంతో ఆదుకున్న రెడ్ క్రాస్ సంస్థకు దాడి యోగానంద రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## మణిపూర్ మారణహోమాన్ని ఆపాలి

- పట్టణంలో క్రైస్తవ సోదరుల శాంతి ర్యాలీ
- నేషనల్ క్రిస్టియన్ జెఏసి అధ్యక్షులు రోనాల్డ్ జాన్



వనపర్తి ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : మణిపూర్‌లో స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలను, చర్చిలపై దాడులను, మారణ హోమాన్ని అరికట్టాలని నేషనల్ క్రిస్టియన్ జెఏసి అధ్యక్షులు రోనాల్డ్ జాన్, రాష్ట్ర అధ్యక్షులు మార్టిన్ లూథర్‌లు డిమాండ్ చేశారు. మణిపూర్ మారణ హోమాన్ని నిరసిస్తూ పట్టణంలోని జమ్మిచెట్టు నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు క్రైస్తవులు సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవులపై దాడులను, చర్చిల కూల్చివేతను తీవ్రంగా ఖండించారు. భారత దేశాన్ని భరత మాతగా పిలుచుకునే ఈ రోజుల్లో ఒక మహిళపై అత్యాచారం చేసి నగ్నంగా ఊరేగించడం భారత దేశం తలవంచుకునేలా ఉందని వాపోయారు. ఈ దుశ్చర్యలను ఆపకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి చర్యలు పునరావృతం గాకుండా చూడాలని కోరుతూ ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ జెఏసి అధ్యక్షులు ఐజాక్, ఎంపి ఓలివ చర్చి ఛైర్మన్ పి.డి. సుకన్య, కల్వరి టౌన్ చర్చి పాస్టర్ స్టీఫెన్, ఏసన్న, మరియమ్మ, అమృత్ సాగర్, గంధం ప్రసాద్, ప్రభాకర్, డి. ఇందిరమ్మ, పి.డి విజయ్ కుమార్, పి.డి జయానందం, క్లారా, కనికరమ్మ, పలు సంఘాల క్రైస్తవులు, పాస్టర్లు పాల్గొన్నారు.

## అడిషనల్ ఎస్పీగా రాందాస్ తేజ



వనపర్తి ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీగా రాందాస్ తేజ జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తికి పుష్ప గుచ్ఛం అందజేసి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో సాధారణ బదిలీల్లో భాగంగా వనపర్తి అడిషనల్ ఎస్పీ బదిలీ అయ్యారు. రాందాస్ తేజ హైదరాబాద్ నుండి వనపర్తి అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. ఏసిపిగా రాందాస్ తేజ గతంలో హైదరాబాద్, ఉమ్మడి మహబూబ్ నగర్, ఏసిబి, డిఎస్పీగా విధులు నిర్వర్తించి ఇటీవల అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొంది వనపర్తి జిల్లా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్య పరిష్కరించే దిశగా హామీ ఇస్తూ బాధితులకు ధైర్యాన్ని కల్పిస్తూ విధులు నిర్వర్తించాలని సూచించారు. సమస్యలు పెండింగ్ లేకుండా చూడాలని, దీర్ఘకాలికంగాపెండింగ్‌లో ఉన్న కేసులను పూర్తి చేయాలని సూచించారు.


## దహన సంస్కారాల కోసం రూ. 5వేల ఆర్థిక సాయం



వనపర్తి ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : పెద్ద మందడి మండలం గట్ల ఖానాపురం గ్రామంలో గొల్ల నందిపేట పెంటయ్య అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. విషయా న్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఎంపపి తూడి మేఘారెడ్డి మానవతా దృక్పతంతో దహన సంస్కారాల కోసం పెంటయ్య భార్య మణెమ్మకు సోమవారం రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి దామోదర్, మాజీ సర్పంచు చింతకాయల వెంకటేష్, సింగిల్ విండో డైరెక్టర్ రాంసింగ్, వార్డు మెంబర్ కావలి వెంకట్ రాములు, నందిగామ చెన్నకేశవులు, నందిగామ శేఖర్, బగ్గీదాసు, బుడగ జంగాల విష్ణు, పిడుగు రాములు, పిడుగు కొండయ్య పాల్గొన్నారు.

# అభివృద్ధి చూసి ఓర్వలేకనే ఆరోపణలు

- నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు పైగా సాగునీరు
- చిన్నారెడ్డికి ఎన్నికల ముందు ప్రజలు గుర్తొచ్చారా
- మీరు చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలి
- టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ వంగూర్ ప్రమోద్ రెడ్డి





వనపర్తి ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : జిల్లాలో మంత్రి, ఎమ్మెల్యే సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు అవినీతి ఆరోపణలు చేస్తున్నారని టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ వంగూరు ప్రమోద్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మంత్రి స్వగృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి మండలం, గ్రామాల వారీగా పార్టీ శ్రేణులను కలవడం జరుగుతుందన్నారు. గడచిన 9ఏళ్లల్లో ఎన్నో అభివృద్ధి పనులను మంత్రి నిరంజన్ రెడ్డే చేశారని గుర్తు చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు బయటకు వస్తున్నారని విమర్శించారు. రైతుల పట్ల ఎన్నో సంక్షేమ పథకాలను అమల్లోకి తీసుకొచ్చామని, నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. రాబోయే నాలుగు నెలల్లో ప్రజలకు టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించడం మొదటి ప్రాధాన్యతగా ముందుకు సాగుతామన్నారు.

### అభివృద్ధిపై చర్చిద్దాం రండి

### జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

జిల్లాలో మీరు, మేము చేసిన అభివృద్ధిపై చర్చిద్దాం రండి అని జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే చిన్నారెడ్డికి సూచించారు. అసత్య ఆరోపణలను ప్రజలు గమనిస్తున్నారని, అభివృద్ధి చేతగాక ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని, నాలుగేళ్లు నిద్రపోయిన చిన్నారెడ్డికి ఎన్నికల ముందు వనపర్తి గుర్తుకొచ్చిందా అని ప్రశ్నించారు. నాలుగు సార్లు పదవిలో ఉండి చేసిన అభివృద్ధి ఏమిటో చూయించాలన్నారు. 9ఏళ్లల్లో మంత్రి నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధి కళ్ల ముందు కనిపిస్తలేదా అని అన్నారు. కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి కాకులు ఎత్తుకుపోయాయన్నారు. నటనలతో ప్రజలను మభ్యపెట్టలేరని, కాలం మారింది.. జిల్లా ప్రజలు చైతన్యం అయ్యారనే విషయం చిన్నారెడ్డి గుర్తెరిగితే మంచిదన్నారు. వనపర్తికి మెడికల్ కాలేజీ, ఇంటిజనీరింగ్, ఫిషరీస్, అగ్రికల్చర్ కళాశాలలు రావడం, రహదారుల విస్తరణ అబద్దమా అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో 9ఏళ్లల్లో చేసిన అభివృద్ధి పనులు దర్శణమిస్తాయన్నారు. వనపర్తి చెరువులను పట్టించుకోకుండా ఒక్క చెరువు సరిపోదా? ఒక్క ట్యాంక్ బండ్ సరిపోదా అని మతిలేని ఆరోపణలు చేయడం చిన్నారెడ్డికే దక్కిందన్నారు. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని మంత్రి వనపర్తిని అభివృద్ధి చేస్తున్నారని, ప్రజల ఆశీస్సులతో విజయవంతంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు, ఎన్నికల తర్వాత అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలన్నది మా పార్టీ అధినేత కేసిఆర్, మా మంత్రి ఆలోచన అన్నారు.

### లక్ష మెజార్టీ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధం

### జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల్లో లక్ష మెజార్టీ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ తెలిపారు. వనపర్తి నియోజకవర్గ ప్రతినిధిగా వంగూరు ప్రమోద్ రెడ్డిని నియమించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత బంగారు తెలంగాణగా తయారు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి దేశంలో మోడల్‌గా నిలుస్తోందని, చిల్లర రాజకీయాలు చేసే వారికి వాళ్లలా గాకుండా ప్రజల ముందుకు అభివృద్ధితో పోవాలన్నారు. మాట్లాడే భాష పద్ధతి ప్రకారంగా ఉండాలని హెచ్చరించారు. పదవులు ఇచ్చినందుకు మంత్రి నిరంజన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నిరంజన్ రెడ్డి గెలవకుంటే వనపర్తి జిల్లా అయ్యేది కాదన్నారు. 50 ఏళ్లకు సరిపడా సాగునీరు, 600 పడకల ఆస్పత్రి వంటివి వచ్చేవి కాదన్నారు. సమావేశంలో జిల్లా సమన్వయ సభ్యులు రాములు యాదవ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్ గౌడ్, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, కౌన్సిలర్లు బండారు కృష్ణ, సమద్, నాగన్న యాదవ్, గులాం ఖాదర్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆవుల రమేష్, మాజీ కౌన్సిలర్ తిరుమల్, ప్రేమ్‌నాథ్ రెడ్డి, పరంజ్యోతి పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌ఛార్జీ వంగూరు ప్రమోద్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

## పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్‌ను పునరుద్ధరించాలి

- పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్
- జాయింట్ కలెక్టర్‌కు కాంగ్రెస్ నాయకుల వినతి



వనపర్తి ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : పట్టణంలోని పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్‌ను పునరుద్ధరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ తిరుపతయ్యకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ మాట్లాడాడుతూ వనపర్తి బిసి ముద్దుబిడ్డ, ప్రజా నాయకులు కీర్తిశేషులు జయరాములు పేరిట పట్టణంలో పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ నిర్మించినట్లు గుర్తు చేశారు. జిల్లాలు ఏర్పాటు అయిన సందర్భంగా కలెక్టర్ క్యాంపు ఆఫీసుగా మార్చినట్లు తెలిపారు. కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ కొత్తగా నిర్మించడంతో కలెక్టర్ నివాసం తరలించారని, కానీ కీర్తిశేషులు జయరాములు పేరున నిర్మించిన గెస్ట్ హౌస్‌ని తిరిగి మళ్లీ పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్‌గా కొనసాగించకుండా అందులో వేర్వేరు డిపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేయడం దారుణమన్నారు. పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్‌ను పాత పద్ధతిలోనే కొనసాగించేలా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మాజీ డాక్టర్ చిన్నారెడ్డి ప్రతిష్టాత్మకంగా జూనియర్ కాలేజీ గ్రౌండ్ దగ్గర ఇండోర్ స్టేడియాన్ని నిర్మించారని జాయింట్ కలెక్టర్‌కు గుర్తు చేశారు. నేడు ఆ స్టేడియాన్ని మున్సిపాల్టీ ఆఫీసుగా మార్చారన్నారు. ప్రస్తుతం మున్సిపాల్టీ కార్యాలయాన్ని మున్సిపల్ సొంత భవనంలోకి తరలించారని తెలిపారు. ఇండోర్ స్టేడియాన్ని క్రీడా ప్రాంగణంగానే ఉంచాలని, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ స్టేడియాన్ని క్రీడాకారులకు అందుబాటులోకి తేవాలని కోరారు.

### నాసిరకంగా ట్యాంక్ బండ్ నిర్మాణం

### మాజీ ఉప సర్పంచు చీర్ల జనార్ధన్

అలాగే మర్రికుంట దగ్గర నాసీకరంగా నిర్మించిన ట్యాంక్ బండ్ నిర్మాణంపై విచారణ చేపట్ట కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. మర్రికుంట వార్డులో నిర్మించిన ఇళ్లు, ప్లాట్లను కూలగొట్టి, తొలగించి ఇళ్లు, ప్లాట్లు పోయిన వారికి ఎలాంటి ఆధారం చూపకుండా దౌర్జన్యంగా కాళీ చేయించి టిఆర్ఎస్ నాయకులు బినామీ పేర్లతో మట్టి పనిలో లాభాల కోసం దౌర్జన్యంతో పోలీసుల బలంతో ట్యాంక్ బండ్‌ను నాసీకరంగా నిర్మించారని ఆరోపించారు. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకే ట్యాంక్ బండ్ పగుళ్లు వచ్చిందన్నారు. అధిక వర్షాలు కురిస్తే మా గ్రామం మొత్తం ముంపుకు గురయ్యే ప్రమాదముందని తెలిపారు. ప్రభుత్వ ధనాన్ని వృథా చేసిన వారిపై విచారణ చేపట్టి ట్యాంక్ బండ్ నిర్మాణ మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయించి గ్రామ ప్రజలకు నష్టం వాటిల్లకుండా చూడాలని డిమాండ్ చేశారు. 9వ. వార్డు కాలనీలో రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ సరిగ్గా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా.. మట్టి పనులు చేస్తే అధికంగా లాభం వస్తుందని చెరువు కట్ట నిర్మాణం చేపట్టారని విమర్శించారు. వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ కౌన్సిలర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ బాబు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ మియా, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ డి. వెంకటేష్, పట్టణ ఓబిసి అధ్యక్షులు బొంబాబు మణ్నెంకొండ, పెద్ద మందడి మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, సీనియర్ నాయకులు వెంటపల్లి రాములు, భాస్కర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, ఆసీఫ్ మియా, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ, అబ్దుల్లా, నాగార్జున, వెంకటేష్, ఆర్‌బి రవి సాగర్, నరేష్ సాగర్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలి

- 66 ఫిర్యాదులు స్వీకరించిన కలెక్టర్
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హెచ్చరించారు. ప్రజావాణి హాల్లో కలెక్టర్ సోమవారం 66 ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. వీటిని వారంలోపు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదులు అధికంగా పెండింగ్‌లో ఉన్న శాఖాధికారులు సరైన పరిష్కారంతో లిఖితపూర్వకంగా ఫిర్యాదుదారునికి తెలియజేస్తూ ఆన్‌లైన్‌లో సైతం అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. అనంతరం రేపటి నుండి జిల్లాలో వారం రోజుల పాటు జరిగే తల్లిపాల వారోత్సవాలపై దిశా నిర్దేశం చేశారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోపే శిశువుకు తల్లిపాటు అందించడం వల్ల భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు దరి చేరవని, దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఎలాంటి జబ్బులకైనా ముందుస్తు టీకాలు ఇప్పించడం ద్వారా బిడ్డకు మేలు చేస్తుందన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, మహిళా సంఘాలు, మెప్మా, డిఎంఎంహెచ్ఓ, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ప్రతి తల్లి బిడ్డకు జన్మనిచ్చిన గంటలోపు ముర్రుపాలు అందించడంపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని మండల స్పెషల్ ఆఫీసర్లు కేజిబివి రెసిడెన్సియల్ హాస్టల్స్‌ను పర్యవేక్షించాలని, ఏమైనా అసౌకర్యాలను గుర్తిస్తే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వారంలో ఒక రోజు హాస్టల్లో విద్యార్థులతో సహ పంక్తి భోజనం చేయాలని సూచించారు. అలాగే ఇంజనీరింగ్ శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులు త్వరగా నాణ్యవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. ఎస్సీ, బిసి శాఖల ద్వారా జరిగే సంక్షేమ పథకాల్లో ఎలాంటి అర్జీలు పెండింగ్‌లో ఉండరాదని అధికారులను ఆదేశించారు. జిఓ నెం. 58, 59 ద్వారా వచ్చిన అన్నీ అర్జీలు వెంటనే పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు.

## 12 వినతులు స్వీకరించిన ఎస్పీ



వనపర్తి ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి ద్వారా ప్రజల నుండి సోమవారం 12 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి పేర్కొన్నారు. ఫిర్యాదు దారుల సమస్యలు విని వాటిని చట్ట ప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా నలు మూలల నుండి మొత్తం 12 ఫిర్యాదులు వచ్చాయని, వీటిలో భార్యాభర్తల ఫిర్యాదులు-2, భూ తగాదా ఫిర్యాదులు -8, పరస్పర గొడవల ఫిర్యాదులు-2 వచ్చాయని ఎస్పీ తెలిపారు.

## దళితుల పట్ల ప్రభుత్వం వివక్ష : డిహెచ్‌పిఎస్



నాగర్ కర్నూల్ ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : తెలంగాణ ప్రభుత్వం దళితుల పట్ల వివక్ష చూపుతుందని దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్‌పిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి అన్నారు. దళితుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేస్తుందని, దళిత బంధు పథకానికి ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలను ఇవ్వడం లేదని, రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులు, తమ అనుచర వర్గాలకు ఉపయోగపడేలా ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. హైకోర్టు ఉత్తర్వులు సైతం పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు.

**డిమాండ్స్** : – దళిత బంధు పథకాన్ని అర్హులైన వారందరికీ ఇవ్వాలి.

– దళిత బంధు పథకంలో రాజకీయ జోక్యం లేకుండా జిల్లా కలెక్టర్ల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలి.

– దళిత బంధు పథకానికి దరఖాస్తు ఆన్‌లైన్‌లో నమోదును స్వీకరించాలి.

– గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ వర్తింప చేయాలి.

– ఇల్లు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 10లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 5లక్షలు ఇవ్వాలి.

– ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు జిఓ 58, 59 ప్రకారం తక్షణమే పట్టాలివ్వాలి.


– పోడు వ్యవసాయం చేసుకుంటున్న దళితులకు పట్టాలివ్వాలి.

– పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ లోన్‌లకు నిధులను మంజూరు చేయాలి.

– భూ పంపిణీకి అసైన్డ్ ల్యాండ్ కమిటీని పునరుద్ధరించాలి.

కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి అవుట వెంకటస్వామి, మారేడు శివ శంకర్, చిన్నపాగ శ్రీను, శివ కృష్ణ, జెట్టి ఉత్తయ్య, గడ్డం శ్రీను, దాసరి బాలకృష్ణ, బండి శివరాములు, బండి శ్రీను, వెంకటస్వామి, లక్ష్మణ స్వామి, బాలపీరు, కరీం తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన టిడిపి నాయకులు



వనపర్తి ప్రతినిధి, జులై 31 (మనం న్యూస్) : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడును హైదరాబాద్‌లో బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో వనపర్తి టిడిపి అనుబంధ సంఘం(టిఎన్‌టియుసి) ఆటో యూనియన్ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నాయకులు చంద్రబాబు నాయుడును శాలువాతో సన్మానించి మొహరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డిని, నన్నూరి నర్సిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎండి. గౌస్, రాజ వర్ధన్ రెడ్డి, టిఎన్టీయుసి పట్టణ అధ్యక్షులు కొత్తగొల్ల శంకర్, ఆటో యూనియన్ నాయకులు అనీల్, ద్వారపోగు శివ, బింగిని శివ శంకర్, డి. బాలరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పూరన్ విధ్వంసకర ఇన్నింగ్స్..

## రికార్డుల్లో ఉండదట.. కారణం ఏంటంటే?

మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్సీ) ఫైనల్లో ఎంఐ న్యూయార్క్ కెప్టెన్ నికోలస్ పూరన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. తను ఎదుర్కొన్న ప్రతి బంతినీ బౌండరీ దాటించడమే లక్ష్యంగా బ్యాటింగ్ చేశాడీ విండీస్ విధ్వంసకారుడు.ఈ క్రమంలోనే కేవలం 40 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అక్కడితో ఆగకుండా కేవలం 55 బంతుల్లో 137 పరుగులతో అజేయంగా నిలిచి తన జట్టు ట్రోఫీ నెగ్గడంలో కీలక పాత్ర పోషించాడు. అసలు అతనే ఈ టీంను ఒంటి చేత్తో గెలిపించాడని అనడం అతిశయోక్తి కాదు. అయితే ఈ రికార్డ్ బ్రేకింగ్ ఇన్నింగ్స్ మాత్రం.. అతని టీ20 కెరీర్‌కు ఏమాత్రం ఉపయోగపడటం లేదు. దీన్ని అతని టీ20 గణాంకాల్లో చేర్చడం కుదరదట. ఎందుకంటే.. ప్రస్తుతం పూరన్ ఆడిన ఎంఎల్సీ లీగ్‌కు అధికారికంగా టీ20 స్టేటస్ లేదట. ఈ కారణంగా ఈ లీగ్‌లో పూరన్ విధ్వంసాన్ని అతని కెరీర్‌లో చెప్పుకోవడం కుదరదు. ఈ టోర్నీ జరిగింది కూడా అమెరికాలో. ఈ దేశం క్రికెట్ ఆడే ప్రధాన దేశాల్లో ఒకటి కాదు. ఐసీసీలో కేవలం ఒక అసోసియేట్ మెంబర్ మాత్రమే. ఈ కారణంగానే ఈ లీగ్‌కు అధికారికంగా టీ20 స్టేటస్‌ను ఐసీసీ ఇవ్వలేదు. అయితే ఐసీసీ నుంచి ఎంఎల్సీ నిర్వహణకు అనుమతి లభించింది. కానీ మిగతా పాపులర్ లీగ్స్ అయిన అబుధాబి టీ10 లీగ్, యూఎస్ మాస్టర్స్ టీ10 లీగ్, గ్లోబల్ టీ20 కెనడా, ఐఎల్టీ20 తదితర పాపులర్ లీగ్స్‌లాగే.. ఎంఎల్సీకి టీ20 స్టేటస్ లభించలేదు. కేవలం ఈ స్టేటస్ లేని కారణంగా పూరన్ విధ్వంసానికి గుర్తింపు దక్కదని అనుకుంటే పొరపాటే. ఐసీసీ కన్నా ముఖ్యంగా ఫ్యాన్స్ అతని బ్యాటింగ్ సత్తాను గుర్తించారు.



# పేలవ ఫామ్‌లో ఉన్న స్టార్ ప్లేయర్..

## తను ఆడకపోతే వరల్డ్ కప్ కష్టమే!

టీమిండియా స్టార్ ప్లేయర్ హార్దిక్ పాండ్యా కొంత కాలంగా పేలవ ఫామ్లో ఉన్నాడు. అయితే దీన్ని ఎవరూ గుర్తించడం లేదని మాజీ ఓపెనర్, ప్రముఖ కామెంటేటర్ ఆకాష్ చోప్రా అన్నాడు.గతేడాది ఏప్రిల్లో గాయం నుంచి కోలుకొని పునరాగమనం చేసిన పాండ్యా అద్భుతమైన ఫామ్ కనబర్చాడు. కానీ ఈ ఏడాది ఐపీఎల్ నుంచి అతని ఫామ్ పోయింది.ఈ సీజన్లో గుజరాత్ ఫైనల్ వరకు చేరినా కూడా పాండ్యా పెద్దగా రాణించలేదు. ప్రస్తుతం వెస్టిండీస్తో జరుగుతున్న వన్డే సిరీసులో కూడా పాండ్యా ఏమాత్రం ఆకట్టుకోవడం లేదు. ఈ సిరీసులో రెండు వన్డేలు ఆడిన అతను కేవలం 12 పరుగులే చేసి, ఒక వికెట్ మాత్రమే తీసుకున్నాడు. మూడో వన్డేలో అయినా అతను రాణిస్తాడని టీం కోరుకుంటోంది.రెండో వన్డేలో అతని కెప్టెన్సీ కూడా అంతంతమాత్రంగానే కనిపించింది. ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టడంలో పాండ్యా విఫలమయ్యాడు. అలాగే తను కూడా బంతితో పెద్దగా ప్రభావం చూపడం లేదు. ఇక అతని బ్యాటింగ్ గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఏమాత్రం జట్టుకు ఉపయోగపడటం లేదు.ఇలా పాండ్యా ఫామ్లో లేకపోవడం ఎవరూ పెద్దగా గుర్తించడం లేదని ఆకాష్ చోప్రా అన్నాడు. 'పాండ్యా ఈసారి ఐపీఎల్లో కూడా పెద్దగా రాణించలేదు. అతని బ్యాటింగ్ పొజిష్ప నాకైతే క్లారిటీ కనిపించడం లేదు. తను రాణించకపోతే టీమిండియాకు పెద్ద కష్టం వచ్చినట్లే' అని చెప్పాడు. అలాగే యువ సంచలనం ఉమ్రాన్ మాలిక్, శార్దూల్ ఠాకూర్ ఆట గురించి కూడా మాట్లాడాడు. ప్రస్తుతానికైతే ఉమ్రాన్ కన్నా శార్దూల్ సెలెక్షన్ ప్రాసెస్లో ముందు ఉన్నాడని చోప్రా అన్నాడు.

# మూడో వన్డేలో కోహ్లీకి నో ఛాన్స్..

## మళ్లీ కొత్త ప్రయోగం చేస్తున్న ద్రావిడ్?

టీమిండియా సూపర్ స్టార్ విరాట్ కోహ్లీ మరో మ్యాచ్ ఆడేలా లేదు. వెస్టిండీస్‌తో జరుగుతున్న వన్డే సిరీసులో భారత జట్టు తడబడుతున్న సంగతి తెలిసిందే. తొలి వన్డేలో కష్టపడి విజయం సాధించిన టీమిండియా.. రెండో మ్యాచులో అనూహ్యంగా ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో సీనియర్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరూ ఆడలేదు. అయితే ఈ మ్యాచ్ టాస్ సమయంలో తాత్కాలిక కెప్టెన్ హార్దిక్ పాండ్యా మాట్లాడుతూ.. ఈ స్టార్ ప్లేయర్లు ఇద్దరూ చివరి వన్డేలో ఆడతారని స్పష్టం చేశాడు. కానీ ప్రస్తుతం పరిస్థితులు చూస్తుంటే కోహ్లీ ఈ మ్యాచ్ ఆడేలా లేదు. ఎందుకంటే బార్బడోస్ నుంచి ట్రినిడాడ్ వచ్చిన టీమిండియా సభ్యుల్లో కోహ్లీ లేడు. దీంతో అతను ఈ మ్యాచ్ ఆడడేమో? అని వార్తలు వస్తున్నాయి.

అయితే ఈ విషయంలో టీం మేనేజ్మెంట్ నుంచి అధికారికంగా ఎలాంటి వివరణ రాలేదు. రోహిత్, కోహ్లీ ఇద్దరూ కూడా ఆసియా కప్, వన్డే వరల్ కప్లలో జట్టులో కచ్చితంగా ఆడతారు. ఎందుకంటే.. టీమిండియా బ్యాటింగుకు వీళ్లిద్దరూ చాలా కీలకం. ఈ క్రమంలో మిగతా స్థానాల్లో ప్లేయర్లను కన్ఫర్మ్ చేయడానికి మేనేజ్మెంట్ రకరకాల ప్రయోగాలు చేస్తోంది.

రెండో వన్డేలో వీళ్లిద్దర్నీ పక్కన పెట్టడం గురించి మాట్లాడిన హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్.. ఈ ఇద్దర్నీ ఆడించడం వల్ల తమకు కొత్తగా ఎలాంటి సమాధానాలు దొరకబోవని, దాని కన్నా కుర్రాళ్లకు అవకాశం ఇవ్వడం మంచిదని అభిప్రాయపడ్డాడు. మరి మూడో వన్డేలో కూడా



ఇదే చేస్తారేమో చూడాలి. రెండో వన్డేలో బెంచ్‌కు పరిమితమైన కోహ్లీ.. సహచర ఆటగాళ్లు బ్యాటింగ్ చేస్తుంటే డ్రింక్స్ కూడా అందించిన సంగతి తెలిసిందే. కానీ రెండో వన్డేలో భారత జట్టు ఘోర పరాజయం తర్వాత.. కోహ్లీ, రోహిత్ను పక్కన పెట్టడం ఎంత పెద్ద తప్పో మేనేజ్మెంటుకు తెలిసొచ్చింది.

# జయసుధ అంతటి సహజ నటి వైష్ణవి..

## చిరంజీవి కాంప్లిమెంట్స్

చిన్న సినిమాగా వచ్చి బాక్సాఫీస్ వద్ద టాక్ ఆఫ్ ది టౌన్గా నిలుస్తోంది బేబి. హృదయ కాలేయం ఫేం సాయి రాజేశ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య హీరోహీరోయిన్లుగా నటించారు. బేబి సినిమాతో సూపర్ క్రేజ్ సంపాదించుకుంది వైష్ణవి చైతన్య. ఈ విజయవాడ భామ యాక్టింగ్ కు మూవీ లవర్స్ ఫిదా అయిపోతున్నారు. కెరీర్లో తొలినాళ్లలోనే తన యాక్టింగ్తో మెగాస్టార్ చిరంజీవిని ఫిదా చేసింది. లీడ్ హీరోయిన్‌గా మంచి సక్సెస్ అందుకున్న వైష్ణవి చైతన్యను సహజనటి జయసుధతో పోలుస్తూ.. ప్రశంసల జల్లు కురిపించాడు చిరంజీవి. బేబి సక్సెస్ సెలబ్రేషన్ ఈవెంటుకు ముఖ్య అతిథిగా హాజరైన చిరంజీవి మాట్లాడుతూ.. ఈ సినిమా కేవలం ఓ లవ్‌స్టోరీ మాత్రమే కాదు.. సాధారణంగా లవ్ స్టోరీల్లో ఎమోషన్స్ ఉంటాయి. పెద్దలు వ్యతిరేకిస్తుంటారు. ఇద్దరి మధ్య మనస్పర్థలు వస్తుంటాయి. ఎంతో కొంత నెగెటివ్ ఎలిమెంట్స్ ఉంటాయి. కానీ ఈ సినిమాలో అన్నీ పాత్రలు మంచివే. విలన్ లేకుండా సినిమా చేశారు. కానీ ఇందులో విలన్ ఎవరో కాదు.. మన మానసిక సంఘర్షణ. వైష్ణవి చైతన్య పడ్డ మానసిక సంఘర్షణ ఈ సినిమాను ఆద్యంతం నిలబెట్టింది. అది చాలా సహజంగా ఉంది.



వైష్ణవి చైతన్య ఒక బస్తీ అమ్మాయిలా ఉంది. అలాంటి అమ్మాయి గ్లామరస్‌గా మేకోవర్ అయ్యింది. మేకోవర్లో కానీ, పర్ఫార్మెన్స్‌లో తన ట్రాన్స్ఫర్మేషన్‌లో కానీ చాలా పరిణతి కలిగిన అమ్మాయిలా నటించింది. గ్లామరస్ పాత్రల్లోనూ, డీగ్లామరైజ్డ్ పాత్రల్లో అత్యద్భుతంగా జీవించే నటి జయసు ,ద. ఇప్పటివరకు అలాంటి నటి ఎవరైనా వచ్చారా.. అంటే ఇంతవరకు నాకు తారసపడలేదు. వైష్ణవి చైతన్యను చూస్తే ఆ లక్షణాలు చాలా మెండుగా ఉన్నాయి. నాకు తన భవి ష్యత్ కనబడుతోంది. గ్లామరస్‌గాను, డీగ్లామరస్‌గాను అంత సహజంగా చేసింది. నటిగా ఆమెకు అంత భవిష్యత్ ఉంది. ఆల్ ది బెస్ట్ అంటూ ముగించాడు చిరు.

# బ్యాక్ టు సెట్స్..

## తారక్ దేవర టీం నుంచి స్టన్నింగ్ అప్డేట్



టాలీవుడ్ సినీ జనాలతోపాటు గ్లోబల్ మూవీ లవర్స్ ఎక్జయిటింగ్‌గా ఎదురు చూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమా దేవర. జనతా గారేజ్ తర్వాత కొరటాల శివ –జూనియర్ ఎన్టీఆర్ కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. ఎన్టీఆర్ 30గా వస్తున్న ఈ సినిమాతో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. చిన్న విరామం, కొన్ని రిహార్సల్స్ తర్వాత ఈ సీక్వెన్సును భారీ స్థాయిలో షూట్ చేయడానికి ఈ రోజు సెట్స్‌లోకి వచ్చాము.. అంటూ మేకర్స్ ట్వీట్ చేశారు. సముద్రంలో తెప్పలతో ఉన్న లుక్ను షేర్ చేస్తూ.. ఇచ్చిన ఈ అప్డేట్ ఇప్పుడు నెట్టింట్లో ట్రెండింగ్ అవుతోంది. ఫిషింగ్ హార్బర్ విలేజ్, పోర్ట్ మాఫియా బ్యాక్ డ్రాప్ చుట్టూ తిరిగే స్టోరీతో రాబోతున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.ఈ చిత్రంలో పాపులర్ మలయాళ నటుడు షైన్ టామ్ చాకో కీలక పాత్రలో నటిస్తున్నాడు. దేవర ప్రపంచవ్యాప్తంగా 2024 ఏప్రిల్ 5న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రాన్ని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీకి సినిమాటోగ్రాఫర్‌గా పాపులర్ టెక్నీషియన్ రత్నవేల్ పని చేస్తున్నారు. జనతాగ్యారేజ్ తర్వాత వస్తున్న రెండో సినిమా కావడంతో దేవరపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

మనం సినిమా
manamcinema




# గోల్డ్ డిగ్గర్ అంటూ అవమానించారు..

## బాలీవుడ్ ఐటమ్ బాంబ్ నోరా ఫతేహి ఆవేదన..!

గోల్డ్ డిగ్గర్ అంటూ తనను అవమనించారని, మనీ లాండరింగ్ కేసులో తనను బలి పశువును చేశారని బాలీవుడ్ ఐటమ్ బాంబ్ నోరా ఫతేహి ఆవేదన వ్యక్తం చేసింది. సుకేశ్ చంద్రశేఖర్‌కు చెందిన మనీ లాండరింగ్ కేసులో మరో బాలీవుడ్ నటి జాక్వెలైన్ ఫెర్నాండ్‌తో పాటు పలు మీడియా సంస్థలపై దాఖలు చేసిన పరువు నష్టం కేసులో నోరా పటియాలా హౌస్ కోర్టుకు హాజరైంది. ఈ సందర్భంగా తన వాదనలు వినిపించింది. తనను గోల్ డిగ్గర్ పిలువడంతో పాటు మనీలాండరింగ్ కేసులో నిందితుడిగా ఉన్న సుకేశ్ చంద్రశేఖర్‌తో తనకు సంబంధాలు అంటగట్టారని ఆరోపించింది. జాక్వెలిన్‌పై దృష్టిని మళ్లించేందుకు కేసులోకి తన పేరును లాగారని, తప్పుడు కథనాలతో ప్రజల దృష్టిలో తన ప్రతిష్టను దిగజార్చారని పేర్కొంది. కేసులో తన పేరును తీసుకురావడంతో ఇండస్ట్రీలో అవకాశాలను కోల్పోయారని, మానసిక ఆరోగ్య సమస్యలకు కారణమైందని తెలిపింది. రూ.200 కోట్ల దోపిడీ కేసులో తన పేరును సాక్షిగా ఎందుకు చేర్చారని ప్రశ్నించింది. తాను బయటి దేశానికి చెందిన వ్యక్తినని, తాను దేశంలో ఒంటరిగా ఉన్నందున కొందరు వ్యక్తుల ప్రతిష్టను కాపాడేందుకు ఈ కేసులో తనను బలిపశువుగా చేశారని వాగ్మూలంలో నోరా పేర్కొంది. గత ఎనిమిది సంవత్సరాలుగా కెరియర్ కోసం అవిశ్రాంతంగా శ్రమించానని, కెరియర్‌కు భంగం వాటిల్లినందున తనకు పరిహారం లభించాలని నోరా ఫతేహి స్పష్టం చేసింది. మనీలాండరింగ్ కేసులో సుకేశ్ చంద్రశేఖర్‌కు తనకు ఎలాంటి సంబంధం లేదని, కేసులో ఈడీ విచారణ కొనసాగుతుందని పేర్కొంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.